17వ సూర్య
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
శుక్రవారం,5 జనవరి 2024

పిఠాపురం వైసీపీ ఇన్చార్జిగా వంగా గీత

గొల్లప్రోలు, మేజర్ న్యూస్ : పిఠాపురం నియోజకవర్గం వైసీపీ పార్టీ ఇన్చార్జిగా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు అధిష్టానం పిఠాపురానికి కాకినాడ పార్లమెంటు సభ్యురాలు వంగా గీతకు ఇన్చార్జి బాధ్యతలు అప్పగించినట్లు సమాచారం. దీనిపై అసంతృప్తిగా ఉన్న ప్రస్తుత పిఠాపురం శాసనసభ్యులు పెండెం దొరబాబు తన అనుచరులతో గోడ దూకేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు. ఇటీవల నియోజకవర్గంలో ముందస్తుగా తన అనుచరులతో రహస్య మీటింగ్ ఏర్పాటు చేసుకుని జనసేన పార్టీ తీర్థం తీసుకునేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేశారు ప్రభుత్వంపై ప్రజలకు కాస్త వ్యతిరేకత కనిపించిన ఎమ్మెల్యే దొరబాబు సంవత్సరం ముందుగా నియోజకవర్గంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజలకు చేరువయ్యే పనిలో కీలక పాత్ర పోషించారని చెప్పాలి నియోజకవర్గంలో ఇప్పటికే జనసేన టిడిపి పొత్తులో భాగంగా పిఠాపురం చిటు జనసేన పార్టీ ఇంచార్జ్ తంగేళ్ల ఉదయ శ్రీనివాస్ కు జనసేన పార్టీ అధిష్టానం కేటాయించినట్లు సమాచారం ప్రజల్లోకి చేరింది. దీనిపై జనసేన పార్టీ ఇన్చార్జ్ ఉదయ్ పార్టీ కార్యక్రమాలలో రేయింపవాళ్ళు తన మునకలవుతూ నూతన సంవత్సర వేడుకలను ప్రజలతో అంబరాన్ని అంటే విధంగా సంబరాలు జరుపుకున్నారు. మరోవైపు పిఠాపురం వైసీపీ క్యాడర్లో పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు వైసీపీ ఇన్చార్జ్గా కాబోయే ఎమ్మెల్యేగాహర్షం వ్యక్తపరుస్తున్నారు పిఠాపురం రాజకీయాలలో మార్పు చోటు చేసుకుంటుంది. జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా తంగెళ్లఉదయ శ్రీనివాసు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా వంగా గీతా మధ్య రసవంతమైన రాజకీయ పోరు జరుగుతుందని ప్రజలు అభిప్రాయం వ్యక్త పరుస్తున్నారు.

కేంద్ర పథకాలపై అవగాహన కల్పించేందుకే 'సాగర్ పరిక్రమ'

- కేంద్ర మత్స్య, పశుసంవర్ధక శాఖ మంత్రి పర్షోత్తమ్ రూపాలా

కాకినాడ, మేజర్ న్యూస్ : మత్స్యకారుల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలపై అవగాహన కల్పించే ఉద్దేశంతో సాగర్ పరిక్రమ కార్యక్రమంలో భాగంగా మత్స్యకార గ్రామాలను పర్యటిస్తున్నట్లు కేంద్ర మత్స్య, పశుసంవర్ధక శాఖ మంత్రి పర్షోత్తమ్ రూపాలా అన్నారు.భారత ప్రభుత్వ మత్స్య, పశుసంవర్ధక, పాడి పరిశ్రమల మంత్రిత్వ శాఖ నేతృత్వంలో నిర్వహిస్తున్న సాగర్ పరిక్రమ ఫేజ్-×, 2024 కార్యక్రమలో భాగంగా కాకినాడ జిల్లాలో పర్యటిస్తున్న కేంద్ర మంత్రుల బృందం గురువారం ఉప్పాడ అమీనాబాద్ వద్ద మత్స్యకారులతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో కేంద్ర మత్స్య, పశు సంవర్ధకశాఖ మంత్రి పర్షోత్తమ్ రూపాలా, కేంద్ర మత్స్య, పశుసంవర్ధకశాఖ సహాయ మంత్రి డా.ఎల్.మురుగన్, కేంద్ర జాయింట్ సెక్రెటరీ నీతూ ప్రసాద్, రాష్ట్ర మత్స్య, పశుసంవర్ధక, పాడి పరిశ్రమల శాఖ మంత్రి, కాకినాడ జిల్లా ఇన్చార్జి మంత్రి డా.సీదిరి అప్పలరాజు, కాకినాడ పార్లమెంటు సభ్యులు వంగా గీత, శాసనమండలి సభ్యురాలు కర్రి పద్మశ్రీ, పిఠాపురం శాసనసభ్యులు పెండెం దొరబాబు, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు ముఖ్య అతిథులుగా పాల్గొని మత్స్యకారులకు కిసాన్ క్రెడిట్ కార్డు (కేసీసీ) లను, ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన కింద లబ్ధి పొందిన పిఠాపురం మండలం, ఇరవాడ గ్రామానికి చెందిన బోయి కృష్ణకు వాహనం తాళాలను అందజేశారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి పర్షోత్తమ్ రూపాలా మాట్లాడుతూ సాగర్ పరిక్రమ కార్యక్రమంలో అనేక మంది మత్స్యకారులతో మమేకం కావడం చాలా సంతోషంగా ఉందన్నారు. గ్రామస్థాయి నుంచి కేంద్ర స్థాయి వరకు ప్రజా ప్రతినిధులు, అధికారులు సాగర్ పరిక్రమ కార్యక్రమంలో భాగస్వామ్యం కావడం మంచి ఉత్సాహాన్ని ఇస్తుందని, నిన్నటి నుంచి యానాం, కాకినాడ ఫిషింగ్ హార్బర్, నేడు ఉప్పాడ, అమ్మినాబాద్ వద్ద నిర్మితమవుతున్న నూతన హార్బర్ ను స్వయంగా పరిశీలించి, క్షేత్రస్థాయిలో మత్స్యకారుల పరిస్థితులను స్వయంగా తెలుసుకునేందుకు అవకాశం కలిగిందని మంత్రి తెలిపారు. అమీనాబాద్ వద్ద నిర్మితమవుతున్న ఫిషింగ్ హార్బర్ పనులు త్వరితగతిన పూర్తి అందుబాటులోకి తీసుకొచ్చేలా కృషి చేయడం జరుగుతుందన్నారు. కాకినాడ తీర ప్రాంత మత్స్యకారుల జీవనస్థితిగతులను మెరుగుపరచడంతో పాటు కాకినాడ సెజ్ సమస్యలు, మత్స్యకారులు ఇంకా తన దృష్టికి తీసుకువచ్చిన అనేక అంశాలను వెంటనే భారత ప్రభుత్వం దృష్టికి వెళ్లి పరిష్కారానికి తన వంతు బాధ్యతగా కృషి చేయడం జరుగుతుందని కేంద్ర మంత్రి ఈ సందర్భంగా తెలిపారు.రాష్ట్ర మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు మాట్లాడుతూ ఉప్పాడ అమీనాబాద్ వద్ద రూ. 360 కోట్ల నిధులతో నూతనంగా చేపట్టిన ఫిషింగ్ హార్బర్ పనులు దాదాపు పూర్తయ్యాయని మరో నాలుగు ఐదు నెలల్లో మిగిలిన నిర్మాణ పనులను కూడా పూర్తి చేసుకుని మత్స్యకారులకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు మంత్రి తెలిపారు. కేంద్రమంత్రుల బృందానికి మత్స్యకార సోదరులు తెలియజేసిన ప్రతి విషయంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ప్రధానంగా కాకినాడ నుంచి ఉప్పాడ వరకు ఉన్న తీర ప్రాంతం కోతకు గురవుతుందని ఈ అంశాన్ని ప్రధాని నరేంద్ర మోదీ దృష్టి తీసుకువెళ్ళి పరిష్కార మార్గం చూపాలని మంత్రి సీదిరి అప్పలరాజు తెలిపారు.కాకినాడ ఎంపీ వంగా గీత మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కోతకు గురవుతున్న తీర ప్రాంత గ్రామాల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆమె తెలిపారు. ఈ అంశానికి సంబంధించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి సమర్పించిన నివేదికను క్షుణ్ణంగా అధ్యయనం చేసి తీర ప్రాంతం కోతకు గురికాకుండా చర్యలు చేపట్టాలన్నారు. సాగర్ పరిక్రమ కార్యక్రమంలో భాగంగా మత్స్యకారులకు అందజేసిన కేసీసీ కార్డుల ద్వారా మత్స్యకారులకు బ్యాంకు రుణాలు మంజూరు చేయడం జరుగుతుందని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క మత్స్యకారుడు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు కృషి చేయాలని ఎంపీ వంగా గీత తెలిపారు.కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మేరుగు పద్మలత, యూ.కొత్తపల్లి జెడ్పీటీసీ సభ్యులు తులసీ కుమార్, జిల్లా మత్స్య శాఖ జేడీ పీవీ.సత్యనారాయణ, విజయవాడ మెరైన్ జేడీ డా. వి. వెంకట్రావు, ఎల్డీఎం సీహెచ్ఎస్వీ ప్రసాద్, మత్స్యశాఖ ఏడీ కె.కరుణాకర్, శ్రావణి కుమారి, ఎఫ్డీవోలు జీ.గోపి, ఆర్.నూకరాజు, వి.అనురాధ, రామకృష్ణ, ఇతర అధికారులు, మత్స్యకారుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆల్ ఇండియా లెవిల్ టెక్ఫెస్ట్లో
లక్ష్య ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

కాకినాడ,మేజర్న్యూస్: డిసెంబర్ 27, 2023న ఐఐటి ముంబై వారు టెక్ఫెస్ట్ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆకాష్ అంబాని, ఇస్రో చైర్మన్ ఎస్.సోమనాథ్ మరియు ఎడ్మిరియల్ నావెల్స్టాఫ్ ఆర్. హరికుమార్ ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు. ఇందులో ఆల్ఇండియా నుండి 98కి పైగా స్కూల్స్ నుండి 700 టీమ్స్ పాల్గొనడం జరిగింది. ఈ పోటిలో 95% పైగా ఉత్తరాది నుండి, దక్షిణాది నుండి 4 స్కూల్స్ పోటిలో ప్రాతినిధ్యం వహించగా లక్ష్య ఇంటర్ నేషనల్ స్కూల్ నుండి జూనియర్ విభాగం నుండి నల్లమిల్లి శేషరిషిత్ రెడ్డి, మురళీశెట్టి అభినవ్, ద్వారంపూడి మనోహర్రెడ్డి మరియు సినియర్ విభాగం నుండి సానా రిహన, పైడా సుదిత్ మరియు పుప్పాల గౌతమ్ ప్రత్యేక నైపుణ్యంతో రోబోటిక్స్ ఆల్ఇండియా టాప్ 15 స్కూల్లో జూనియర్ మరియు సినియర్ విభాగం గట్టి పోటిని ఇవ్వడం జరిగింది.టెక్ఫెస్ట్ ఆల్ఇండియా జూనియర్ విభాగంలో6వ స్థానంమరియుసినియర్ విభాగంలో 4స్థానంను సౌత్జోన్లో సినియర్ విభాగంలో మొదటిస్థానం, జూనియర్ విభాగంలో రెండవ స్థానం చేజిక్కించుకోవడం జరిగింది.ఆల్ఇండియా స్థాయిలో నిర్వహించిన టెక్ఫెస్ట్లో లక్ష్య ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఆకాష్ అంబానిమరియుఇస్రో చైర్మన్ ఎస్. సోమనాథ్ సౌత్జోన్లో సినియర్ విభాగంమొదటిస్థానం ఆల్ఇండియాలో నాల్గవస్థానంనుకైవసం చేసుకున్న సానా రిహన్, పైడా సుదిత్, పుప్పాల గౌతమ్నుమరియుజూనియర్ విభాగంలో సౌత్జోన్లో రెండవస్థానం, ఆల్ఇండియాలెవిల్లో6వస్థానం సంపాదించు కున్న నల్లమిల్లి శేషరిషిత్ రెడ్డి, మురళీశెట్టి అభినవ్, ద్వారంపూడి మనోహర్, లక్ష్య ఇంటర్నేషనల్ స్కూల్ డీన్ ఆఫ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ రోబోటిక్స్ యు. సిద్దార్ద్ రెడ్డికి ప్రశంస పత్రాలను అందజేసి, స్కూల్ లెవిల్లోనే విద్యార్థులను టెక్నికల్గా ట్రైనింగ్ ఇచ్చి వాళ్ళలో నైపుణ్యాన్ని వెలికితీస్తున్న లక్ష్య ఇంటర్నేషనల్ స్కూల్ యాజమాన్యాన్ని కొనియాడారు.ఆల్ఇండియా లెవిల్లో జరిగి టెక్ఫెస్ట్ పోటీ తమ విద్యార్థులు గట్టి పోటిని ఇచ్చి ఆల్ఇండియా లెవిల్ 4 మరియు 6వ స్థానంను, సౌత్జోన్లో మొదటి, రెండవ స్థానాలలో నిలిచినవిద్యార్థులను,అధ్యాపక బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ ఎన్.శేషారెడ్డి, సెక్రటరీ దీపక్రెడ్డి అభినందనలు తెలియజేసారు.

ఈ సందర్భముగా డైరెక్టర్ డా॥ సుగుణరెడ్డి మాట్లాడుతూ భావితరాలకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మరియు రోబోటిక్స్ ఎంతో అవసరం ఉందని భవిష్యత్తులో మెరుగైన ఉద్యోగ అవకాశాలు AI మరియు Robotics రంగంలోనే ఉంటాయని,లక్ష్య ఇంటర్నేషనల్ స్కూల్ Robotics కొరకు ప్రత్యేక ల్యాబ్ని కూడా ఏర్పాటు చేసి శిక్షణ ఇవ్వడం జరుగుతోందని తెలియజేసారు. వందన బొహరాని, వైస్ప్రిన్సిపాల్ హేమలతని అభినందించారు. లక్ష్య ఇంటర్నేషనల్స్కూల్ప్రిన్సిపాల్వందనా బొహరా మాట్లాడుతూ ఇలాంటి పోటీలలో పాల్గొనడం ద్వారా విద్యార్థులలో నైపుణ్యం పెరిగి వారిలో ఉండే సృజనాత్మకత ప్రదర్శించే అవకాశం ఉండటమేకాకుండా టైమ్మేనేజ్మెంట్ మీదమంచి అవగాహన వస్తుందని తెలియజేసారు. AI & Robotics Dean సిద్దార్ద రెడ్డికి ప్రత్యేక అభినందలను తెలియజేసారు.

సామాజిక సాధికార యాత్రను విజయవంతం చేయండి

- రాష్ట్ర హౌసింగ్ చైర్మన్ దొరబాబు

సామర్లకోట, మేజర్ న్యూస్ : ఈ నెల 6వ తేదీ శనివారం పెద్దాపురం నియోజక వర్గానికి చేరుకుంటున్న వైయస్ఆర్సీపీ సామాజిక సాధికార యాత్రను విజయవంతం చేయాలని రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్, పెద్దాపురం నియోజక వర్గ వైసీపీ ఇంఛార్జి దవులూరి దొరబాబు పిలుపునిచ్చారు. సామర్లకోట పట్టణంలోని పార్టీ క్యాంప్ కార్యాలయంలో గురువారం సామంర్లకోట మండల పరిధిలోని పార్టీ నాయకులు, సర్పంచ్లు, కార్యకర్తలకు సాధికార యాత్ర విజయవంతం పై ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హౌసింగ్ చైర్మన్ దొరబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు గత నాలుగేళ్లుగా అందిస్తున్న పాలనపై, బడుగు, బలహీన వర్గాలకు అందిస్తున్న సేవలపై పూర్తి అవగాహన కల్పించేందుకు గానూ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న సామాజిక సాధికార యాత్ర 6వ తేదీ శనివారం మధ్యాహ్నం 2 గంటలకు చేరుతుండగా దానిలో మంత్రులు ధర్మాన ప్రసాదరావు, బడుగు కళ్యాణ్ తదితరులు విచ్చేస్తున్నట్టు చెప్పారు. పెద్దాపురం మున్సిపల్ సెంటర్లో జరుగుతున్న భారీ బహిరంగ సభను పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు విజయవంతం చెయ్యాలని దొరబాబు కోరారు.ఈ సమావేశంలో ఎంపీపీ బొబ్బరాడ సత్తిబాబు, మున్సిపల్ చైర్ పర్సన్ గంగిరెడ్డి కృష్ణమూర్తి, వైస్ చైర్మన్ ఊబా జాన్ మోసెస్,పలువురుకౌన్సిలర్లు,సర్పంచ్లు,పాల్గొన్నారు.

వైసీపీ పార్టీనీ ప్రజలే బంగాళాఖతంలో కలుపుతారు

- కాకినాడ జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు సుంకర పావని

కాకినాడ సిటీ, మేజర్ న్యూస్ : బుధవారం కాకినాడలో జగన్ రెడ్డి బహిరంగ సభపెద్ద ఎన్నికల డ్రామ అని సుంకర పావని పేర్కొన్నారు. 2019 ఎన్నికలలో అధికారంలోకి రాగానే రూ.3,000 పెన్షన్ ఇస్తానని అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన 5సం.లకి ప్రజలు గుర్తుకు వచ్చారని, రాబోయే ఎన్నికల్లో మళ్ళీ ప్రజల్ని మోసం చెయ్యటానికి మాత్రమే రూ.3,000 పెన్షన్ విడుదల చేసారని, ప్రజలు దీన్ని నమ్మే పరిస్థితిలోలేరని పావని గుర్తు చేశారు. ఆ సభలో స్థానికశాసనసభ్యులు ద్వారంపూడి మాట్లాడుతు తెలుగుదేశం పార్టీని, చంద్రబాబు నాయుడుని బంగళాఖాతంలో కలుపుతానని ప్రగల్భాలుపలికారని, అయ్యా ద్వారంపూడి, రాబోయే ఎన్నికలలో మిమల్ని, మీజగన్ రెడ్డిని ప్రజలు బంగళాఖాతంలో కలపటానికి సిద్ధమగా వున్నారని, ఇది గమనించాలని హితవు పలికారు. ద్వారంపూడి ఇకనైనా నోరు అదుపులో పెట్టుకోవాలని, లేకపోతే తగిన మూల్యం చేలించుకోవలసి వస్తుందని సుంకర పావని హెచ్చరించారు.

విద్యార్థులతో సివిల్ జడ్జ్ కె.ప్రత్యూష కుమారి ముఖాముఖి

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : గురువారం తూర్పు గోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ వారు రాజమండ్రి రైల్వేస్టేషన్ సమీపంలో ఉన్న శ్రీ శ్రీనివాస రామానుజన్ మునిసిపల్ హై స్కూల్ నందు "నల్సా వారి పిల్లలకు స్నేహపూర్వక న్యాయ సేవలు మరియు వారి సంరక్షణ పథకం, 2015" పై న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జ్ కె.ప్రత్యూష కుమారి విద్యార్థులతో ముఖాముఖి సంభాషించారు. విద్యార్థులు చదువుపై ఆసక్తి కలిగి ఉండాలని, నిరంతరం వివిధ విషయాలపై విషయ పరిజ్ఞానం పెంచుకోవాలని అన్నారు. పిల్లల అమాయకత్వాన్ని అవకాశంగా తీసుకుని కొంత మంది వారి పై అఘాయిత్యాలకు పాల్పడుతున్నారని, మోసపూరితంగా వారిని అక్రమ కార్యకలాపాలకు వాడుకుంటున్నారని తెలిపారు. కాబట్టి పిల్లలు చాలా జాగ్రత్తగా ఉండాలని వివరించారు. ఎవ్వరూ పిల్లల పట్ల హద్దులు దాటి ప్రవర్తించరాదని అన్నారు. వారికి మంచి, చెడు స్పర్శల గురించి ప్రత్యూష కుమారి వివరించారు. "బాల్య వివాహ నిషేధ చట్టం, 2006", "బాల కార్మిక నిర్మూలన చట్టం, 1986" మొదలగు చట్టాల పై అవగాహన కల్పించారు. "నల్సా వారి పిల్లలకు స్నేహపూర్వక

న్యాయ సేవలు మరియు వారి సంరక్షణ పథకం, 2015" ద్వారా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ పిల్లలకు అందిస్తున్న న్యాయ సేవల గురించి తెలిపారు. పిల్లలకు ఎలాంటి న్యాయ సమస్యలు ఎదురైన జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించాలని అన్నారు. ఈ సందర్భంగా అక్కడి పిల్లలకు మధ్యాహ్న భోజన పథకం ద్వారా అందిస్తున్న మధ్యాహ్న భోజనంను ఆమె పరిశీలించారు.

ఇచ్చిన హామీని నిలబెట్టుకొని అవ్వ తాతలకు
రూ.3000 పెంచిన ఘనత సీఎం జగనన్నదే

- ఎమ్మెల్యే ధనలక్ష్మి

రాజవొమ్మంగి,మేజర్న్యూస్ : 2019 ఎన్నికల హామీలో భాగంగా జగనన్న అవ్వ తాతలకు నెలకు 3000 పెన్షన్ ఇస్తానని ఇచ్చిన హామీని నిలబెట్టుకొని ఈరోజురూ3000పెన్షన్ఇవ్వడంజరిగిందని రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి అన్నారు. మండల కేంద్రమైన రాజవొమ్మంగి మండల పరిషత్ కార్యాలయం ఆవరణలోగురువారం నూతనంగా మంజూరైన 75 పింఛన్లు, పెంచిన 5870 పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే ధనలక్ష్మి ఇచ్చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టిడిపి హయాంలో అవ్వ తాతలకు కేవలం వెయ్యి రూపాయలు మాత్రమే పింఛన్ ఇవ్వడం జరిగిందని జగన్మోహన్ రెడ్డి 2000 చేస్తానని చెప్పడంతో చంద్రబాబు భయపడి 2000 ఇవ్వడం జరిగిందన్నారు. కానీ జగన్మోహన్ రెడ్డి చెప్పిందే చేశారన్నారు. టిడిపి హయాంలో జన్మభూమి కమిటీలు పింఛన్దారుల వద్ద లంచాలు తీసుకునే వారిని వారి రమ్మన్న చోటికి వెళ్లి పింఛన్ తీసుకోవలసి వచ్చేదని ఇప్పుడు ఎలాంటి అవినీతికి తావు లేకుండా నేరుగా వారి ఇంటి వద్దకే ఒకటో తారీఖు న వాలంటీర్లు అందజేయడం జరుగుతుందన్నారు. మండలంలో గత ప్రభుత్వంలో 5,500 మందికి పింఛన్ ఇస్తే మన ప్రభుత్వంలో6670మందికి పింక్షన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. మండలంలో12కోట్ల 80లక్షలు తో సచివాలయ, ఆర్ బి కే భవనాలు నిర్మాణం, సీసీ రోడ్డు నిర్మాణం, 16 కోట్లతో అమ్మ ఒడి, విద్యా దీవెనకు ఒక కోటి 16లక్షలు,5490 మంది రైతులకు 30 కోట్లు రైతుభరోసా, వైయస్సార్ అసరాకింద 14 కోట్లు,డివిజన్ పరిధిలో దఫ దఫాలుగా 80 కోట్లు డ్వాక్రా రుణమాఫీ, మండల పరిధిలో2156 మందికి4850 హెక్టార్ల పోడు భూములకు హక్కు పట్టాలు, భూమిలేని30 మంది గిరిజనులకు 80 ఎకరాలు అసైన్డ్ భూములు పంపిణీ, పట్టాలు ఇవ్వడమే కాకుండా వారికి ఆర్థికంగా ఆదుకోవడానికి రూ 13,550 రైతు భరోసా గ్రామాల్లో జెజెఎం ద్వారా ఇంటింటికి మంచినీటి కుళాయి సదుపాయం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ నియోజకవర్గంలో ఐదుసార్లు టిడిపి అభ్యర్థులు ఎమ్మెల్యేగా గెలిసి ఏమి చేశారని ఇప్పుడు ఓటు అడిగే ధైర్యం వారికి ఎక్కడ ఉందని ఎమ్మెల్యే ప్రశ్నించారు. రాష్ట్రంలో14సంవత్సరాలుచంద్రబాబు అధికారం

లో ఉండి కనీసస్పృహలేకుండాపరిపాలనసాగించారన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలు తెలుసుకుని పరిష్కరించడం జరిగిందని దానిలో భాగంగా ప్రజా ప్రతినిధులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు వికలాంగులను గుర్తించి సదరన్ సర్టిఫికెట్లు తెప్పించి పెన్షన్ ఇవ్వడం జరిగిందన్నారు. జగనన్న ప్రభుత్వం వచ్చిన నాలుగున్నర ఏళ్లలో నాయకులుగా కాకుండా సేవకులుగా పని చేయడం జరిగిందని వచ్చే ఎన్నికల్లో జగనన్నను ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపిస్తే రానున్న కాలంలో మరిన్ని సంక్షేమ పథకాలు అందజేయడం జరుగుతుందని ఎమ్మెల్యే ధనలక్ష్మి అన్నారు. అనంతరం ఎమ్మెల్యే ధనలక్ష్మి స్థానికప్రజాప్రతినిధులునాయకులతో కలిసిలబ్ధి దారులకు కొత్త పింఛన్లు, పెరిగిన పింఛన్లు అందజేయడం జరిగింది. అలానే ఇండియన్ గ్యాస్ లబ్ధిదారులకు ఉచిత గ్యాస్ కనెక్షన్లు, గ్యాస్ బండలు, స్టవ్లు అందజేయడం జరిగింది. ఎంపీపీ గోము వెంకటలక్ష్మి, పిఎసిఎస్ అధ్యక్షులు సింగిరెడ్డి రామకృష్ణ, సిహెచ్ సత్య చంద్ర రాణి, రాజేశ్వరి, కొంగర మురళీకృష్ణ,కనిగిరి గంగా దుర్గ, నిర్మలా దేవి, చుంద్రు లోవలక్ష్మి సి.హెచ్ శివ,కామేష్,గనిలక్ష్మి,శుభలక్ష్మి, ముసలయ్య, శాంతికుమారి తదితరులు వున్నారు. ఎంపీడీవో విజయ రంగారావు, డిప్యూటీ తాసిల్దార్ అల్లు సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు విధులు నిర్వహించారు. స్థానిక సీఐ అల్లు స్వామి నాయుడు ఆధ్వర్యంలో ఎస్సై వెంకయ్య నేతృత్వంలో సిబ్బంది ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు నిర్వహించారు.

ఈవీఎంలు, వీవీ పాట్లపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలి

- ఈవీయం ద్వారా ఓటు అత్యంత పారదర్శకతతో కూడినది
- కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా.మాధవీలత

రాజమహేంద్రవరం,మేజర్న్యూస్ : భారత ఎన్నికల కమిషన్ నిబంధనలను మేరకు ఓటు హక్కు వినియోగాన్ని అత్యంత పారదర్శకంగా ఉండే విధానంలో కంట్రోల్ యూనిట్స్, ఈవిఎంలు, వీవీప్యాట్స్లను ప్రవేశ పెట్టడం జరిగిందని, వాటిపై ప్రతి ఒక్క ఓటరుకు అవగాహన కల్పించే కార్యక్రమం చేపట్టడం జరిగిందని జిల్లా కలెక్టర్ డా.మాధవీలత పేర్కొన్నారు. గురువారం స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయం ప్రధాన ద్వారం వద్ద ఏర్పాటు చేసిన ఓటరు హెల్ప్ డెస్క్లో ఎలక్ట్రానిక్ యూనిట్స్ ప్రదర్శన ను జిల్లా కలెక్టర్ డా.మాధవీలత, జెసి తేజ్భరత్ డిఆర్వోలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డా కే.మాధవీలత మాట్లాడుతూ, ఓటర్లకు, అధికారులకు, సిబ్బందికి, ప్రజలకు అవగాహన కల్పించే నిమిత్తం ఈవీఎం, వీవీప్యాట్, కంట్రోల్ యూనిట్లను ప్రదర్శించామన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోనిప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకునేలా ఓటింగ్ ప్రక్రియ పారదర్శకత పై యూనిట్ లైన ఈవీఎం,వీవీప్యాట్స్, కంట్రోల్ యూనిట్ ల అవగాహన కల్పించేందుకుగాను నమూనా యూనిట్స్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ సిబ్బందికి వివరిస్తూ ఈవీఎం, వీవీప్యాట్, కంట్రోల్ యూనిట్ ఓటింగ్ చేయు సమయంలో ఏవిధంగా పనిచేస్తాయి,వాటినిఎలా వినియోగించాలనే ,అందులో పోలింగ్అధికారి విధులు, ఓటరు కర్తవ్యం, వేసిన ఓటు తెలుసుకునే ప్రక్రియ అంశాలను అవగాహన కల్పించారు. అదే విధంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంకి ప్రతిరోజు సందర్శకులు వస్తుంటారని, వారితోపాటు సోమవారం స్పందన కార్యక్రమానికి వచ్చే ప్రజలు ఓటింగ్ విధానంపై ఈవీఎం, వీవీప్యాట్స్, కంట్రోల్ యూనిట్ ద్వారా అవగాహన కల్పించాలని అక్కడ విధుల్లో ఉన్న సిబ్బందికి కలెక్టర్ సూచించారు.ఈకార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎన్ తేజ్ భరత్, డిఆర్ఓ జీ నరసింహులు, డిపిఓ జే. సత్యనారాయణ, గిరిజన సంక్షేమ శాఖ అధికారి కె.ఎన్.జ్యోతి, కేఆర్ఆర్సి డిప్యూటీ కలెక్టర్ కృష్ణ నాయక్, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

10 లీటర్ల నాటు సారాతో వ్యక్తి అరెస్ట్, రిమాండ్కు తరలింపు

- ఎస్సై వెంకయ్య

రాజవొమ్మంగి,మేజర్న్యూస్ : మండల కేంద్రమైన రాజవొమ్మంగి లో నాటు సారాయి విక్రయిస్తున్నమచ్చ ప్రసాద్ బాబుఅనే వ్యక్తిని అరెస్ట్ చేసి రిమాండ్ నిమిత్తం గురువారం అడ్డతీగల జె ఎఫ్ సి ఎం కోర్టుకు తరలించినట్లు స్థానిక ఎస్సై ఎస్ వెంకయ్య తెలిపారు. వారికి వచ్చినసమాచారంమేరకుగురువారంఉదయం రాజవొమ్మంగి చీడిపల్లి వారి వీధిలో ప్రసాద్ బాబుసారాయి విక్రయిస్తుండగా తన సిబ్బందితో దాడి చేసి సారా సీజ్ చేసి నిందితుడు ప్రసాద్ బాబుని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై తెలిపారు.

2వ రోజు కొనసాగిన మున్సిపల్ కార్మికుల సమ్మె

సామర్లకోట, మేజర్ న్యూస్ : రెండో రోజు మున్సిపల్ కార్మికులకు మద్దతుగా తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్లు బలుసు వాసు దేవల్ల విజయలక్ష్మి శివ రిలే నిరాహారదీక్ష శిబిరం వద్దకు చేరుకునే కార్మికులతో కలిసి కూర్చుని సంఘీభావం తెలియజేశారు. మున్సిపల్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి కామిరెడ్డి బోడకొండ సిపిఐ పట్టణ కార్యదర్శి పెదిరెడ్ల సత్యనారాయణ సీనియర్ కమ్యూనిస్టు పార్టీ నాయకులు ఎలిసెట్టి రామదాసు యూనియన్ నాయకులు బొచ్చ శీను, కసింకోట ఆనందరావు, కసింకోట కిషోర్, కౌలు వరమ్మ, సింగంపల్లి పద్మ, బంగారు కొండమ్మ, చెన్నా నాగ మనీ, బంగారు లావణ్య ,సత్తిబాబు ,ఆజారి లావరాజు, వెంకటేశు, ఎన్వి నాగేంద్ర ,మిర్యాల రాజు తదితరులు దీక్షా శిబిరంలో కూర్చోగా పలువురు కార్మికులు సంఘీభావంగా ఉన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వం తక్షణమే స్పందించి మున్సిపల్ కార్మికులు న్యాయమైన కోరికలను పరిష్కరించి సమ్మె విరమింపజేయాలని డిమాండ్ చేశారు.

నల్లాకులవారిపాలెంలో అయోధ్య బాలరాముని అక్షింతల పంపిణీ

పెరవలి, మేజర్ న్యూస్ : తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం నల్లాకులవారిపాలెం గ్రామంలో జనవరి నాల్గవ తేదీ గురువారం అయోధ్య బాల రాముని అక్షింతలు పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. గ్రామంలో ప్రజలు విశ్వహిందూ పరిషత్ సభ్యులు, పెద్దలు, యువకులు, మహిళలు అన్ని కులాలకు చెందిన సంఘాల పెద్దలు అందరూ ఒక్కటిగా నుదుటన రామ నామాన్ని ధరించి అయోధ్య బాలరాముని పూజా అక్షింతలను కలశములతో గ్రామం అంతటా ఊరేగింపు కార్యక్రమాని అత్యంత వైభవోపేతముగా వీధి వీధిన ఊరేగించారు. రామనామ సంకీర్తనలతో ముందుకు సాగారు. శ్రీరాముల వారి దివ్య అక్షింతలు మరియు పంపిణీ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని శ్రీరాములవారి మీద ఉన్న అచెంచల భక్తిని చాటుకున్నారు.

ఎన్నికల సజావుగా నిర్వహించడానికి వ్యయ సున్నితమైన ప్రాంతాల గుర్తింపు

- గత రెండు సాధారణ ఎన్నికల సందర్భంలోని నివేదికలు అందచెయ్యాలి

- ఇకపై ప్రతి వారం సంబంధిత శాఖల లావాదేవీల సమగ్ర నివేదికను అందచెయ్యాలి

- కలెక్టర్ మాధవీలత, ఎస్పీ పి.జగదీష్

రాజమహేంద్రవరం,మేజర్న్యూస్ : రానున్న సాధారణ ఎన్నికలు 2024 నేపథ్యంలో అసాధారణ రీతిలో సున్నితమైన ప్రాంతాలలో అధిక మొత్తంలో లావాదేవీలు జరిపిన వాటిపై ప్రామాణిక ఆపరేషన్ విధానం పై జిల్లాపరిధిలోని సంబంధిత శాఖల ద్వారా 2014, 2019, గత ఆరు నెలలు కాలంలోగుర్తించినలావాదేవీలసమగ్రనివేదికను అంద చేయాలని కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారికే.మాధవీలత స్పష్టం చేశారు. గురువారంకలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎన్నికలు - 2024లో ఆంధ్రప్రదేశ్‌కు లోక్‌సభమరియు శాసనసభలకు జరగనున్న సాధారణ ఎన్నికలు - వ్యయ సున్నిత నియోజకవర్గాల (ESCలు) గుర్తింపు మరియు సమ్మతి కోసం పై రెవెన్యూ, పోలీస్, ఎక్సైజ్, ఫారెస్ట్, సెబ్, కమర్షియల్ ట్యాక్స్, సేల్స్ టాక్స్, జీఎస్‌టి, ఆదాయ పన్ను శాఖ, రవాణా, నార్కోటిక్స్, తదితర శాఖల జిల్లా అధికారులతో ఎస్పీ పీ. జగదీష్, డిఆర్వో జి.నరసింహులుతో కలిసి సమీక్షసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి కె. మాధవీలత మాట్లాడుతూ , జిల్లాలో వ్యయ పరిశీలకుడు యొక్క మొదటి సందర్శన సమయంలోగా నియోజక వర్గాల వారీగా వ్యయ సున్నితమైన వాటి వివరాలు ఆయాశాఖలు సమగ్ర నివేదికను అందచేయాలని ఆదేశించారు. 2014 , 2019 ఎన్నికల సందర్భంగా గుర్తించిన వాటి సమగ్ర డేటా అందచెయ్యాల్సి ఉందన్నారు. అదే క్రమంలో కొత్తగా జిల్లా ఏర్పాటు చేసిన పరిధిలో ఏడు అసెంబ్లీ నియోజక వర్గాలు వచ్చాయని, వాటి పరిధిలో 20 మండలాలు ఉన్నట్లు తెలియచేశారు. ఖర్చులు, అసాధారణ స్థాయిలో లావాదేవీలు,నగదులావాదేవీలు, బ్యాంకు ఖాతాల ద్వారా ఎక్కువ మందికి ఓకే ఖాతా నుంచి డబ్బులు బదలీ కావడం, వంటి ప్రతి ఒక్క అంశాన్ని సునిశితంగా పరిశీలించి సమగ్ర డేటా అందచెయ్యాల్సి ఉందన్నారు. అదే క్రమంలో రానున్న రోజుల్లో ప్రతి వారం జిల్లా కి చెందిన సంబంధిత శాఖాధికారులు సమగ్ర కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు. సాధారణ ఎన్నికల ప్రక్రియ విధానంలో ఎన్నికలను దృష్టిలోపెట్టుకొనిఅందరూ అధికారులు సంసిద్ధంగా ఉండాలని పేర్కొన్నారు. పై పేర్కొన్న శాఖల పరిధిలోకి వొచ్చే వాటిని గుర్తింపు కోసం జిల్లా ఇంటెలిజెన్స్ కమిటీల నుంచి సమగ్ర నివేదిక నిర్ణీత సమయంలోగా అందచేయాలని స్పష్టం చేశారు. గత ఎన్నికల్లో నగదు, మద్యం, ఉచితాలు మొదలైన వాటి పంపిణీపై పెద్ద సంఖ్యలో లావాదేవీలు పై దృష్టి పెట్టాల్సి ఉందన్నారు. మార్కింగ్ జాబితాలో పేర్కొన్న ఇతర అనుభావిక ప్రమాణాలను కూడా పరిశీలించాల్సి ఉంటుందన్నారు.

జిల్లా వ్యయ పరిశీలకులు, కేంద్ర ఎన్నికల సంఘం , రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రతినిధులు జిల సందర్శన సమయంలో వాటిపై సమీక్ష నిర్వహించడం జరుగుతుందని అన్నారు.

జిల్లా ఎన్నికల అధికారి మాధవీలత సూచనలు చేస్తూ, ఇప్పటికే జిల్లా స్థాయి కమిటీ వెయ్యడం జరిగిందని, ప్రతిశాఖ తరపున ఒకరిని సంప్రదింపులు, నివేదికలు అందజేసేందుకు నియమించి, వారి వివరాలు అందచెయ్యలన్నారు. ఈ సమావేశంలో సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ పి.జగదీష్, డిఆర్వో జి.నరసింహులు, ఎస్ఈబి అధికారి పి.సోమశేఖర్, జిల్లా ఎక్సైజ్ అధికారి వై. శ్రీలత , జీఎస్‌టి జాయింట్ కమిషనర్ జే. నీరజ, ఫారెస్ట్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ పి..పద్మ వతి దేవి, జిల్లా రవాణా అధికారి కెయస్ఎమ్ వి కృష్ణారావు, ఆదాయపన్ను శాఖ అధికారి ఎస్ఎస్ వి.రవికుమార్, ఎల్‌డిఎం డివి ప్రసాద్, డిఎస్పీ ఎం .కృష్ణ కుమార్, కే.విజయ పాల్, వర్మ, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్వార్థ నిర్ణయాలతో కుదేలైన భవన నిర్మాణ రంగం

కాకినాడ, మేజర్ న్యూస్ : ఈ వై.సి.పి. ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాల వల్ల, స్వార్థ ప్రయోజనాల కోసం ఇసుక విధి విధానాల వల్ల కార్మికుల దగ్గర నుండీ వారిపై ఆధారపడి ఉన్న వివిధ రంగాలు సైతం దెబ్బతిన్నాయని జనసేన శ్రేణులు ఆవేదన వ్యక్తం చేశారు. కాకినాడ సిటిలో జనసేన పార్టీ కాకినాడ సిటీ ఇంచార్జ్ ముత్తా శశిధర్ నాయకత్వంలో భవన నిర్మాణ కార్మికుల భవిష్యత్‌కి హామీ యాత్రా కార్యక్రమం గురువారం పేర్రాజుపేట ప్రాంతంలో అగ్రహారం సతీష్ ఆధ్వర్యంలో జరిగింది.ఈ కార్యక్రమంలో పాలొ్గన్న జనసేన పార్టీ శ్రేణులు భవన నిర్మాణ కార్మికులతో మాట్లాడి వారి కష్టాలపై సమాచారం అడిగి తెలుసుకున్నారు. పరిస్థితి చూస్తుంటే ఇంత కాలం గడిచినా భవన నిర్మాణ రంగ కార్మికుల జీవితాలు బాగుపడలేదనీ మొత్తం గందరగోళ పరిస్థితి అలాగే ఉందని ఆందోళన వ్యక్తం చేసారు. ఈ వై.సి.పి. ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాల వల్ల, స్వార్థ ప్రయోజనాల కోసం ఇసుక విధి విధానాల వల్ల కార్మికుల దగ్గర నుండీ వారిపై ఆధారపడి ఉన్న వివిధ రంగాలు సైతం దెబ్బతిన్నాయన్నారు. కేవలం అక్రమ సంపదన కోసం మొత్తం కార్మికుల కడుపు కొట్టిన పాపం ఈ ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డిదే అన్నారు. చివరికి నిన్న రాష్ట్ర హైకోర్ట్ రాజమండ్రి గోదావరి తీరం వద్ద ఇసుక పెద్ద పెద్ద యంత్రాలతో అక్రమంగా తవ్వేయడంపై వ్యాఖ్యలు చేసి అరెస్టులు చేయట్లేదెందుకని ప్రశ్నించడం చూసామన్నారు. అందుకే భవన నిర్మాణ కార్మికుల శ్రేయస్సు కోసం జనసేన పార్టీ తెలుగుదేశంలు ఉమ్మడి మేనిఫెస్టోలో ముఖ్యమైన ప్రతిపాదనలు చేపడుతున్నాయని కార్మికులకు వివరించి భరోసా తెలియచేసారు.ఈ కార్యక్రమంలో గరగ శ్రీనివాస్, నగేష్, దుర్గ, ఆనంద్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

వెదురు వృత్తి కుటుంబాలతో ముత్తా శశిధర్ 'మాటామంతీ'

కాకినాడ, మేజర్ న్యూస్ : కాకినాడ సిటీ జనసేన పార్టీ పి.ఏ.సి సభ్యులు మరియు కాకినాడ సిటీ ఇంచార్జ్ ముత్తా శశిధర్ గురువారం రామక్రిష్ణారావు పేటలోని వెదురువృతి చేసుకునే వారి కుటుంబాలను కలిసి మాటామంతి కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ముత్తా శశిధర్ వీరికుటుంబాలతో మాట్లాడుతూ వారు ఎదుర్కొంటున్న సమస్యలని తెలుసుకున్నారు. వీరు ప్రస్తుతం చేతి వృత్తితో విడదీయలేని అనుబంధంతో ఇంకా కొనసాగిస్తున్నారనీ, దీనికి కావాలిసిన ముడి వెదురు మన రాష్ట్ర ప్రభుత్వ అటవీశాఖ వారి ద్వారా కొంటేనే సబ్సిడీ ఇస్తారనీ, అసలే మొత్తం ముడి వెదురుని కాగితం మిల్లులకి సరఫరా చేస్తున్నారనీ, అరకొరగా లభ్యం అయ్యేది ఉన్నా కానీ సాంకేతిక సమస్యలవల్ల వేరే ఇతర కారణాల వల్ల సొమ్ముకావట్లేదనీ, వచ్చినా చాలా కాలం పట్టడం జరుగుతోందనీ సదరు అమ్మకందారులు వీరికి అమ్మడానికి విముఖత చూపిస్తున్నారని చెప్పారు. ఈకారణాలతో వీరు అస్సాం, ఒడిస్సా రాష్ట్రాలనుండీ సరుకు కొనుక్కుని తెచ్చుకుంటుంటే దీనిపై ప్రభుత్వం సబ్సిడీ రాయితీ ఇవ్వట్లేదనీ దీనివల్ల చాలా ఇబ్బందులు నష్టాన్నీ ఎదుర్కుంటున్నామని వాపోయారు. దీనిపై ముత్తా శశిధర్ స్పందిస్తూ తమ నాయకులు శ్రీ. పవన్ కళ్యాణ్ గారి దృష్టికి వీరి సమస్యని తీసుకెళ్ళతా అనీ, వేరే రాష్ట్రంలో సరుకు కొన్నా ఆబిల్లులమీద సరుకు మొత్తానికి అర్హత ఉన్న సబ్సిడీని వచ్చేలా తగిన చర్యలు తీసుకునేలా కృషిచేస్తానని హామీ ఇచ్చారు. రాబోయే ఎన్నికలలో జనసేన పార్టీ తెలుగుదేశం పార్టీల కూటమిని బలపరిచి గెలిపించి సుపరిపాలన పొందుదామని పిలుపునిచ్చారు.

ప్రభుత్వం దిగి వచ్చే వరకు సమ్మె విరమించేది లేదు

- అంగన్వాడి నాయకురాలు వెంకటలక్ష్మి

రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : అంగన్వాడీలు సమస్యలు పరిష్కరించడం కోసం ప్రభుత్వం దిగి వచ్చే వరకు అంగన్వాడీలు చేస్తున్న సమ్మె విరమించేది లేదని అంగన్వాడీల మండల నాయకురాలు కలిం కోట వెంకటలక్ష్మిఅన్నారు. మండల కేంద్రమైన రాజవొమ్మంగి ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ఎదురుగా అంగన్వాడీలు చేస్తున్న సమ్మె గురువారం నాటికి24వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వెంకటలక్ష్మి, చిన్ని కుమారిలు మాట్లాడుతూ ప్రభుత్వం తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించే వరకు దీక్ష కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సెక్టర్ పరిధిలోని పనిచేస్తున్న అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ పాల్గొన్నారు.

అంధులకు లిపి అందించిన బ్రెయిలీ మహనీయుడు

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : అంధులకు జ్ఞాన కవాటాలను ప్రసాదించి బ్రెయిలీ లిపి ద్వారా వారి పాలిట మహనీయుడు గా లూయీ బ్రెయిలీ, నేటి ఆధునిక ఆవిష్కరణలకు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తి ప్రదాత అని జిల్లా కలెక్టర్ డా కె.మాధవీలత పేర్కొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్‌డాకె.మాధవీలత మాట్లాడుతూ, అంధులకు ఆరాధ్యుడు బ్రెయిలీ..తానుఅంధుల కోసం ప్రత్యేక లిపిని రూపుదిద్ది వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడం జరిగిందన్నారు. బ్రెయిలీ లూయిస్ బతికుండగా ఈ లిపి గురించి ఎవరూ పట్టించుకోలేదు గానీ,ఆయన మరణించిన రెండేళ్లకే1854లోలూయిస్ రూపొందించిన ఆల్ఫాబెట్ సిస్టమ్‌ని ఫ్రెంచి ప్రభుత్వం గుర్తించి, అక్కడిఅంధవిద్యార్థులకుదానిని అందుబాటు లోకి తెచ్చిందన్నారు. నాడు బ్రెయిలీ సృష్టించిన లిపికి 1982లో ఎలక్ట్రానిక్ బ్రెయిలీ డిస్ప్లే, తదుపరి ఎలక్ట్రానిక్ నోట్స్, డిజిటల్ ఆడియో బుక్స్, కంప్యూటర్ స్క్రీన్ రీడర్స్, వాయిస్ రికగ్నైజేషన్ సాఫ్ట్‌వేర్, డిజిటల్ లైబ్రరీలు ఎన్నో నూతన ఆవిష్కరణలకు నాంది పలికింది అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ పి.జగదీష్, జిల్లా రెవెన్యూ అధికారి జి.నరసింహులు, జిల్లా దివ్యాంగులశాఖ పర్యవేక్షకులు బి.నాగభూషణం, ప్రతిభావంతులు సంఘం ప్రతినిధి ఎన్. రామలక్ష్మి పాల్గొన్నారు.

అన్నదాన భవన నిర్మాణానికి రూ.లక్ష విరాళం

ఆత్రేయపురం, మేజర్న్యూస్ : కోనసీమ తిరుమలగా విరాజిల్లుతున్న వాడపల్లి వెంకటేశ్వరస్వామివారి అన్నదాన భవన నిర్మాణానికి ఆలమూరుకి చెందిన వైట్ల అనిల్ కృష్ణ చౌదరి, నవ్య దంపతులు రూ.లక్ష విరాళంగా అందించారు. వీరికి ఆలయ అర్చక బృందం ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామివారి చరిత్ర గురించి వివరించి స్వామి దర్శనం చేయించారు. చైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు, ఈవో ముదునూరు సత్యనారాయణరాజు, కమిటీ సభ్యులు, సిబ్బంది స్వామివారి చిత్రపటం అందించారు.

సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం

- పెంచిన పింఛన్లు పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ జగ్గిరెడ్డి

ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తుందని ప్రభుత్వ విప్ జగ్గిరెడ్డి అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయం వద్ద వై.ఎస్.ఆర్.పెన్షన్ కానుక పెంపు నూతనంగా మంజూరైన పింఛన్లు ఆరోగ్యశ్రీ కార్డులు లబ్దిదారులకు పంపిణీ చేశారు. అనంతరం జనవరి నెలకు సంబందించి 9,990 మంది పించనుదారులకు రూ.2,86,98,500 చెక్కు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024 జనవరి 1 నుంచి ముఖ్యమంత్రి ఇచ్చిన మాట ప్రకారం లబ్దిదారుల చేతికి అందించే పెన్షన్ రూ.3 వేలు అవుతోంది అని, అదే విధంగా ప్రతి ఒక్కరికి ఆరోగ్యశ్రీ లబ్ది రూ.3లక్షల నుండి రూ.25 లక్షల వరకు పెంపుదల చేశారని, దేశంలో ఎక్కువ మందికి పెన్షన్లు, పెద్ద మొత్తం ఆరోగ్య శ్రీ ఇస్తున్నప్రభుత్వంఈ ప్రభుత్వమేఅనిఉన్నారు.ఈ కార్యక్రమములో ఎంపిపి కుండ అన్నపూర్ణ, ఎంపిడిఓ నాతి బుజ్జి, జడ్పిటిసి బోనం సాయి బాబా,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ముదునూరి రామరాజు, మండల వ్యవసాయ సలహాకమిటీ చైర్మన్ కనుమూరి శ్రీనివాసరాజు, సర్పంచులు పాల నాగేశ్వరరావు, గాదిరాజు రామకృష్ణంరాజు, కరటూరి బ్రహ్మాజీ, వేముల శ్రీనివాస్, ఎంపీటీసీ సరళ, ధనలక్ష్మి, పరిపాలనాధికారిటి.వి.సురేంద్రరెడ్డి,పిఓపిఆర్డి శ్రీనివాస్, పంచాయితీ కార్యదర్శులు, గ్రామ సచివాలయ సిబ్బంది,గ్రామవాలంటీర్లు అధిక సంఖ్యలో పించనుదారులు పాల్గొన్నారు.

కొత్త పెన్షన్లు పెరిగిన పెన్షన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే శ్రీనివాస్ నాయుడు

పెరవలి, మేజర్న్యూస్ : పింఛన్ల పెంపు విషయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాట నిలబెట్టుకున్నారని, దేశంలో ఏ

రాష్ట్రంలో లేని విధంగా ఆంధ్రప్రదేశ్‌లో రూ.3 వేలుకు పింఛన్లను పెంచి అందజేస్తున్నట్లు నిడదవోలు శాసన సభ్యులు జి.శ్రీనివాస్ నాయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీనివాస నాయుడుతో పాటు, పెరవలి మండలం ఎంపీపీ కార్చెర్ల సీతారాం ప్రసాద్, మండల పార్టీ అధ్యక్షులు వీరమల్ల సత్యనారాయణ జెడ్పీటీసీ కొమ్మిశెట్టి రామాంజన కిచ్చు, వైస్ ఎంపిపి వేంద్ర శ్రీనివాసు, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు రాష్ట్ర కుమ్మరి శాలివాహన అధ్యక్షులు పెరవలి మండలం గ్రామాల సర్పంచులు ఎంపిటిసిలు సొసైటి అధ్యక్షులు,వైఎస్సార్సీపీ పార్టీ అధ్యక్షులు, సచివాలయం కన్వీనర్లు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్స్ గృహ సారదులు మరియు మండల ఎంపిడివో సింగంశెట్టి రమేష్, సీనియర్ అసిస్టెంట్ అరిగెల వేణుగోపాలరావు ఇఓఆర్డి సిహెచ్ వెంకటరమణ కోన వెంకట వేణు సాయి శ్రీనివాస్ మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జూదాలు, కోడిపందేలే కాస్తే చర్యలు తప్పవు

- సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీ వాస్తవ

కొవ్వూరు, మేజర్ న్యూస్ : సంక్రాంతి పండుగ సందర్భంగా జూద క్రీడలు, కోడిపందాలు పై నిషేధం ఉందని, ఎక్కడైనా బరులు ఏర్పాటు చేస్తే వారిపై కేసులు నమోదు చేయాలని కొవ్వూరు సబ్ కలెక్టర్, అశుతో ష్ శ్రీ వాస్తవ పేర్కొన్నారు. గురువారం కొవ్వూరు ఆర్డీవో కార్యాలయంలో కోడిపందాలు నిషేధంపై పోలీస్,రెవెన్యూ అధికారులతో కలసి కోడి పందాలు నిషేధం పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ, డివిజన్ లోని ఏ ప్రాంతంలోనైనా కోడి పందాలు నిర్వహించడానికి అనుమతి లేదని ఈ విషయంలో ప్రజలకు పూర్తిస్థాయి అవగాహన కల్పిం చాలని సబ్ కలెక్టర్ అధికారులు ఆదేశించారు. ఇటువంటి క్రీడల నిర్వహణ నిషేదం విష యంలో కోర్టు స్పష్టమైన ఉత్తర్వులు ఇవ్వడం జరిగిందన్నారు. ఇందుకోసం ప్రత్యేక కార్యా చరణ ప్రణాళిక అమలు చేయాలని అన్నారు. పోలీసులు, రెవెన్యూ, సంబంధిత సమన్వ య శాఖ అధికారులు కోడిపం దాల నిర్వాహకులపై దృష్టి సారించి, అటు వంటివి నిర్వ హించ కుండా జరగకుండా విస్తృత దాడులు కేసు నమోదు చేయాలని సబ్ కలెక్టర్ శ్రీ వాస్తవ సూచించారు. పొలాల్లో బరులు వేసే యజమానులపై కేసులు నమోదు చేయాలని ఆదేశించారు.

డివిజన్ వ్యాప్తంగా కోడిపం దాలు జూధాలు అనధికార మద్యం విక్రయాల పై జిల్లా, డివిజన్, మండలాల్లోని సమ న్వయ కమిటీలు విస్తృతస్థాయి తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకోవాల న్నారు. ఎవరైనా జిల్లాలో కోడిపం దాలు, జూదాలు, అటువంటి కార్యకలాపాల్లో పాల్గొన్న వారి పై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. కోడి పందాలు నిర్వహించే, పాల్గొనే వారిపై జంతు హింస చట్టప్రకారం కేసులు నమోదు చేయడం జరుగుతుందని శ్రీ వాస్తవ హెచ్చరించారు. కోడిపందాలకు జూద క్రీడలకు స్థలాలు ఇచ్చే భూ యజమానులపై కేసులు నమోదు చేసి అపరాధ రుసు ము వసూలు చేయడం జరుగుతుందన్నారు. వీటికి సంబం ధించిన ఫోటోలు మరియు వీడి యో చిత్రీకరించి ఆధారాలను సేకరించి సంబంధిత సమన్వయ అధికారులు సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు. ఇటువంటి ఘటనలకు పాల్పడిన లేదా ప్రోత్సహించిన వారిపై 144 పిసి , తదితర అనుబంధ కేసులు నమోదు చేయాలని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పేర్కొన్న మార్గదర్శకాలకు లోబడి వివిధ సెక్షన్ల ప్రకారం క్రీడా చట్టం 1974 మేరకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సబ్ కలెక్టర్ సూచించారు. గ్రామీణ స్థాయిలో పంచాయతీ కార్యదర్శులు వీఆర్వోలు, సమన్వయంతో పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు డి.ఎస్.పి, వి ఎస్ ఎన్ వర్మ వర్మ, డివిజన్లోని తాసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

జగ్గంపేటలో వైసీపీ నుండి తెదేపాలో చేరికలు....

జగ్గంపేట, మేజర్న్యూస్ : జగ్గంపేట నియోజకవర్గంలో రాజకీయం రోజురోజుకీ మారుతోంది. పలు గ్రామాల నుంచి అధికార వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలోకి స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు జ్యోతుల నెహ్రూ సారధ్యంలో చేరుతున్నారు. గోకవరం మండలంలోసుమారు 50 కుటుంబాలు వైసీపీని వీడి టిడిపిలో చేరారు. గోకవరం మండలంలో సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన దాసరి తమ్మన్నదొర, మనవడు దాసరి తరుణ్ రాజకీయ రంగ ప్రవేశం చేశారు. జగ్గంపేట మండలం ఇర్రిపాక గ్రామం నుండి వైసీపీ ఎంపీటీసీ పైలా శివరామకృష్ణ, పంచాయతీ వార్డు సభ్యులు రెడ్డి సత్తిబాబు సుమారు 40 కుటుంబాలు కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో వైసిపి వీడి టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ యువత ఉపాధి లేక వైసీపీ పార్టీతో మోసపోయి టిడిపిలో చేరుతున్నారని, టిడిపి బలోపేతం యువతకు ఎంతో మేలని అన్నారు.స్థానిక శాసనసభ్యులు టికెట్ కోసం డబ్బు సంచులతో తిరుగుతున్నాడని హాట్ కామెంట్స్ చేసిన జ్యోతుల నెహ్రూ రెండు సార్లు శాసనసభ్యులుగా, ఒకసారి మంత్రిగా ఒకసారి పార్లమెంట్ సభ్యుడిగా పని చేసినా నియోజవర్గానికి ఏమీ మేలు లేదని తోట నరసింహ%శీ%ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. 45 సంవత్సరాలుగా గెలిచినా ఓడిన ఒకే నియోజకవర్గంలో ఉండి ప్రజల కష్టసుఖాల్లో పాలు పంచుకున్నానని పదవుల కోసం అధికారం కోసం పక్క నియోజకవర్గాల వైపు చూసే నాయకులు మళ్లీ ఇప్పుడు ఓట్లు అడగడానికి మీ ముందుకు వస్తున్నారన్నారు. గోకవరం మండలంలో భారీ పరిశ్రమలతో పాటు డిగ్రీ కళాశాల తీసుకొచ్చి, సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయడమే తన యొక్క ఆశయమని తెలిపారు.జ్యోతుల నవీన్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్, చంద్రబాబు నేతృత్వంలో సంకీర్ణప్రభుత్వంకోసం ప్రజలందరూ ఎదురుచూస్తున్నారని ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలతో పాటు తన సొంత ఎజెండాతో ఇల్లు లేని వారందరికీ ఇల్లు, ప్రతి మండలంలో 5000 మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు, పేదవారి పెళ్లి చేసుకుంటే పెళ్ళికి హార్దిక సహాయం వంటి కార్యక్రమాలు తీసుకుని నియోజకవర్గం అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లడం జరుగుతుందని,పార్టీలో జాయిన్ అవుతున్న ప్రతి ఒక్కరిని తగిన గుర్తింపు ఇస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

భూ కబ్జాదారుల నుంచి పర్యావరణాన్ని కాపాడుతా..

- మాలమహానాడు అధ్యక్షులు

గోకవరం, మేజర్ న్యూస్ : తంటికొండకి చెందిన కంచుమర్తి రాజశేఖర్, మాలమహానాడు అధ్యక్షుడు కింద మండల ప్రజలకు సుపరిచితుడు.ఏన్నో విషయాలు అధికారులు యొక్క దృష్టికి తీసుకొని వెళ్లి, ఆ సమస్యలు పరిష్కారం కోసం కృషి చేసి ప్రజలు యొక్క మన్ననలు పొందాడు. మండలంలో కొంత మంది రాజకీయ ముసుగులో ఉండి, అదే విధంగా పోర్జరీ పత్రాలతో సరైన గుర్తింపు పత్రాలు లేకుండా ప్రెస్ ముసుగులో ప్రజల ప్రభుత్వ ఆస్తులు ఖబ్జాలు చేసారని కాలువలు ఖబ్జాలు చేసి లాడ్జిలు నిర్మించారని తన దృష్టి కి వచ్చిందని ముఖ్యంగా నీటిపారుదల శాఖకి చెందిన ఆస్తులు ఖబ్జాలు చేసి అక్రమ కట్టడాలు ఆఫీస్ లు నిర్మించారాని ఈ అక్రమ నిర్మాణాలు వలన వరద ముంపులు జరుగుతున్నాయని పర్యావరణం దెబ్బ తింటున్నదని, ఈ విషయం లో ప్రజా ఆయుధమైన ఆర్టిఐ ద్వారా సమాచారం సేకరించి ఉన్నతి అధికారులకు కంప్లైంట్ చేస్తానని, అవసరమైతే సీ.యం దృష్టికి తీసుకొని వెళ్ళతానని. హైకోర్టుని ఆశ్రయించి, పర్యావరణం సమతుల్యత కోసం తన వంతు ప్రయత్నం చేస్తానని తెలియచేసారు. అదే రకంగా సీ.ఎం ఉన్నతి అధికారులు దృష్టికి ఎలా తీసుకొని వెళ్ళాలి, హైకోర్టు ని ఎలా ఆశ్రయించాలో ఈ విషయాలు లో తగిన సూచనలు సలహాలు పరిచయాలు ఇవ్వమని నేషనల్ లెవెల్ హ్యూమన్ రైట్స్ అవార్డు గ్రహీత. సామాజిక సేవకురాలు అవార్డు గ్రహీత డా. గాయత్రి ని, సూచనలు, సలహాలు కోసం సంప్రదించగా ఆమె తగిన సూచనలు, సలహాలు పరిచయాలు ఇస్తానని తెలియచేసారని చెప్పారు. భావి తరాలు కోసం, పర్యావరణాన్ని కాపాడటం చాలా అవసరం అని చెప్పారని తెలియచేసారు గోకవరం ని ఖబ్జా దారులు విషయంలో తను వెనుకకు తిరిగి చూడనని ఖబ్జా దారులు చెర నుండి పర్య

ఐరన్ స్క్రాబ్ దుకాణంలో ఎగిసిపడ్డ మంటలు

కాకినాడ, మేజర్ న్యూస్ : కాకినాడ రేచర్ల పేట రైల్వే ట్రాక్ సమీపంలో ఐరన్ స్క్రాబ్ దుకాణంలో వైరల్ నుంచి కాపర్ తీస్తున్న క్రమంలో ఒక్కసారిగా మంటలు పైకి ఉవ్వెత్తి ఎగిసిపడ్డాయి. అది గమనించిన అక్కడున్న స్థానికులు స్థానిక పోలీస్ స్టేషన్ కు అగ్నిమాపక సిబ్బందికు సమాచారం అందించారు. అగ్నిమాపక సిబ్బందివారు హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకుని అక్కడున్న స్థానిక యువత మరియు పోలీస్ సిబ్బంది వారు సహాయంతో మూడు ఫైర్ ఇంజన్ వాటర్ ఉపయోగించినా కూడా మంటలను అదుపులోకి రాని పరిస్థితి. ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదు.. ఆస్తి నష్టం తెలియాల్సి ఉంది.నివాసాలు ఉంటున్న ఇళ్ల మధ్యలో ఇటువంటి స్క్రాబ్ దుకాణాలు పెట్టి వారు వ్యాపార లావాదేవీల కోసం వైర్లు కాల్చడం వల్లే ఇటువంటి ఘటనకు పాల్పడ్డాయని అక్కడున్న స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటువంటి దుకాణాలు నివాసాలు మధ్యలో పెట్టి మా ప్రాణాలతో చెలగాటాలాడకుండా ఇప్పటికైనా అధికారులు ఇటువంటివి పునరావృతం కాకుండా చూసుకోవాలని అక్కడున్న స్థానికలు కోరుతున్నారు.

సారా అమ్మకాలపై సెబ్ పోలీసుల దాడులు

పెద్దాపురం, మేజర్ న్యూస్ : కాకినాడ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పెద్దాపురం సెబ్ (స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో) సిఐ కె.వి.స్వామి ఆధ్వర్యంలో గురువారం పెద్దాపురం డివిజన్ పరిధిలో గల జగ్గంపేట మండలం, మల్లిసాల గ్రామంలో సారా స్థావరాలపై సెబ్ సిబ్బందితో దాడి చేసి 10 లీ. నాటుసారాను, ఒక మహిళను అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించినట్లు సెబ్ సిఐ స్వామి తెలిపారు. అలాగే పెద్దాపురం సెబ్ స్టేషన్ పరిధి నందు పలు కేసులలో ఉండి, తప్పించుకుని తిరుగుతున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించడం జరిగిందని సిఐ తెలిపారు. దీనిలో భాగంగా తహశీల్దార్ ఎదుట 16మందిని బైండోవర్ చేయడం జరిగిందని, సిఐ తెలిపారు. అంతేగాకుండా ఎవరైనా నాటు సారా అమ్మినా, తయారుచేసినా, రవాణా చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ దాడులలో ఎస్సై వై.నాగేంద్రకృష్ణ, సెబ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతి పండుగ సమయంలో

కోడి పందాలు బరుల నిర్వాహకులపై నిఘా పెట్టాలి

– జిల్లాలో కోడి పందాలు జూధ క్రీడలపై నిషేధం
– జిల్లా కలెక్టర్ డా. కే మాధవీలత

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : సంక్రాంతి పండుగ సందర్భంగా జూద క్రీడలు, కోడిపందాలుపై నిషేధం ఉందని, ఎక్కడైనా బరులు ఏర్పాటు చేస్తే వారిపై కేసులు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ డా.కే మాధవీలత పేర్కొన్నారు.గురువారం జిల్లాకలెక్టర్‌ఛాంబర్‌లో కోడి పందాలు నిషేధంపై జిల్లా పశుసంవర్ధక శాఖ, జిల్లా పంచాయతీ అధికారులతో కలసి కోడిపందాలు నిషేధం పై రూపొందించిన గోడ ప్రతులను, కరపత్రాలను కలెక్టర్ డా. మాధవీలత ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ,జిల్లాలోనిఏ ప్రాంతం లోనైనా కోడి పందాలు నిర్వహించడానికి అనుమతి లేదని ఈ విషయం లో ప్రజలకు పూర్తిస్థాయి అవగాహన కల్పించాలని కలెక్టర్ అధికారులు ఆదేశించారు. ఇటువంటి క్రీడల నిర్వహణ నిషేదం విషయంలో కోర్టు స్పష్టమైన ఉత్తర్వులు ఇవ్వడం జరిగిందన్నారు. ఇందుకోసం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక అమలు చేయాలనిఅన్నారు.పోలీసులు, రెవెన్యూ, పశుసంవర్ధక శాఖ,సంబంధితసమన్వయశాఖ అధికారులు కోడిపందాల నిర్వాహకులపై దృష్టి సారించి, అటు వంటివి నిర్వహించ కుండా జరగకుండా విస్తృత దాడులు కేసు నమోదు చేయాలని కలెక్టర్ మాధవీలత సూచించారు. పొలాల్లోబరులువేసే యజమానులపై కేసులు నమోదు చేయాలని ఆదేశించారు.జిల్లావ్యాప్తంగాకోడిపందాలు జూధాలు అనధికార మద్యం విక్రయాలపైజిల్లా,డివిజన్, మండలాల్లోని సమన్వయ కమిటీలు విస్తృతస్థాయి తనిఖీలునిర్వహించి చర్యలు తీసుకోవాలన్నారు. ఎవరైనా జిల్లాలో కోడిపందాలు,జూదాలు, అటువంటి కార్యకలాపాల్లో పాల్గొన్న వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. కోడి పందాలు నిర్వహించే, పాల్గొనే వారిపై జంతు హింస చట్టప్రకారం కేసులు నమోదు చేయడం జరుగుతుందని కలెక్టర్ హెచ్చరించారు. కోడిపందాలకు జూద క్రీడలకు స్థలాలు ఇచ్చే భూ యజమానులపై కేసులు నమోదు చేసి అపరాధ రుసుము వసూలు చేయడం జరుగుతుందన్నారు. వీటికి సంబంధించిన ఫోటోలు మరియు వీడియో చిత్రీకరించి ఆధారాలను సేకరించి సంబంధిత సమన్వయ అధికారులు సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు. ఇటువంటి ఘటనలకు పాల్పడిన

లేదా ప్రోత్సహించిన వారిపై 144 పిసి , తదితర అనుబంధ కేసులు నమోదు చేయాలని ఆమె తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం పేర్కొన్న మార్గదర్శకాలకు లోబడి వివిధ సెక్షన్ల ప్రకారం క్రీడా చట్టం 1974 మేరకు చర్యలు తీసుకోవాలని అధికారులకు కలెక్టర్ మాధవీలత సూచించారు. ఎక్సైజ్ శాఖ అధికారులు జిల్లాలో సంక్రాంతి పండుగ సందర్భంగా కల్తీ మద్యం విక్రయాలను నిరోధించడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామీణ స్థాయిలో పంచాయతీ కార్యదర్శులు వీఆర్వోలు, సమన్వయంతో పని చేయాలన్నారు. కార్యక్రమంలో డి ఎ హెచ్ వో డా ఎస్ జి టి సత్య గోవింద్, డిపివో జేవి సత్యనారాయణ, డి హెచ్ ఓ జీ. పరశురామ్, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి కె యస్. జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

భజన కళాకారుడు అడబాల మృతి

– పలు భజన సమాజాల సభ్యులు సంతాపం

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : పెద్దాపురం మండలం, ఉలిమేశ్వరం గ్రామానికి చెందిన ఎంతో కాలం నుండి పలు గ్రామాలలో అనేక దేవాలయాలలో భజన కీర్తనలతో ఎంతో హుషారుగా పాటలు పాడి ప్రజల మన్ననలు పొందిన భజన కళాకారుడు అడబాల సుబ్బారావు (62) గురువారం స్వగృహం నందు మృతి చెందారు. ఈయనకు భార్య, ఒక కుమారుడు, ఒక కుమార్తె కలరు. సుబ్బారావు మృతికి శ్రీ విఘ్నేశ్వర కళాకారుల సంక్షేమ సంఘ సభ్యులు, జిల్లాలోని పలు భజన సమాజాల సభ్యులు ఆయన మృతికి సంతాపం తెలిసిన వారిలో ఉన్నారు.

ఎస్.టి.యు. ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం

అంబాజీపేట, మేజర్ న్యూస్ : ఎస్.టి.యు. వజ్రోత్సవాలలో భాగంగా లక్ష మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా అంబాజీపేట హైస్కూలు ప్రాంగణములో, ఎమ్మార్సీ భవనంలో గురువారం మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయు స్టేట్ అసోసియేట్ అధ్యక్షులు పోతంశెట్టి దొరబాబు, ఫ్యాప్టో చైర్మన్ నాగిరెడ్డి శివప్రసాద్, జిల్లా అభయ్ కన్వీనర్ ఎస్ఎస్ పల్లంరాజు, రాష్ట్ర కౌన్సిలర్, బోనం గంగాధర్, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి జి.వి.వి. సత్యనారాయణ, మండల అధ్యక్షుడు సి.హెచ్.వి. సతీష్, ప్రధాన కార్యదర్శి ఎమ్.ఎస్.ప్రకాష్‌రావు, షరీఫ్, సుబ్బారావు, అల్లు వజ్ర కుమార్, నల్లా రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

'కన్నారం' రోడ్డు పనులు చేపట్టాలని ధర్నా

రంపచోడవరం, మేజర్ న్యూస్ : రంపచోడవరం ఏజెన్సీ ప్రాంతంలో వెలగపల్లి నుండి కన్నారం రోడ్డు పనులు వెంటనే చేపట్టాలని ఐటీడీఏ వద్ద గురువారం ధర్నా నిర్వహించారు. వెలగపల్లి నుండి కన్నారం రోడ్డు పనులు మొదలు పెట్టాలని భారత విప్లవ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు జుత్తుక కుమార్ డిమాండ్ చేశారు. రంపచోడవరం ప్రభుత్వ జూనియర్ కళాశాల సెంటర్ నుండి పార్టీ కార్యకర్తలు ర్యాలీగా బయలుదేరి ఐటీడీఏ కార్యాలయానికి చేరుకుని ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ వెలగపల్లి నుండి కన్నారం వరకు మధ్యలో ఐదు గిరిజన గ్రామాలు ఉన్నాయని, ఈ గ్రామాల ప్రజలు రోడ్డు సౌకర్యం లేక కనీసం ఆసుపత్రికి వెళ్లలేక ప్రాణాపాయ స్థితిలోకి వెళ్తున్నారని కుమార్ ధ్వజమెత్తారు. తక్షణమే యుద్ధ ప్రాతిపదికన వెలగపల్లి – కన్నారం రోడ్డు పనులు మొదలుపెట్టి వెలగపల్లి – గుంపనపల్లి మధ్యలో వాగుపై బ్రిడ్జి పనులు మొదలు పెట్టాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలోపెద్దఎత్తున ఆందోళన చేపడుతామని తెలియజేశారు.అనంతరం ఇంజనీరింగ్ అధికారులు ధర్నా వద్దకు విచ్చేసి, పనులు మొదలు పెడతామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ పార్టీనాయకులు బాలుదొర, కామేశ్వరరావు, సత్తిబాబు, బాబి, నరసన్న, రామన్న తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సమావేశం

పి.గన్నవరం, మేజర్ న్యూస్ : పి.గన్నవరం మండలం లంకల గన్నవరంలో చిట్టాలరామ జోగేశ్వరరావు ఆధ్వర్యంలో ఆయన నివాసం వద్ద కాంగ్రెస్ పార్టీసమావేశం జరిగినది. ఈ సమావేశానికి పి గన్నవరం నియోజకవర్గ కన్వీనర్ వంటెద్దు బాబి అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని అలాగే మండల కమిటీలు గ్రామ కమిటీలు వేసి ప్రజల వద్దకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అలాగే సాధికారత సామాజిక బస్సుయాత్ర ఏడవ తారీఖున అమలాపురంలో జరుగుతుందని ఈ యాత్రలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ కేంద్రమంత్రి జెడి శీలం, సిడబ్ల్యుసి మెంబర్ కొప్పుల రాజు, సిడబ్ల్యుసి నెంబర్ మల్లిపూడి పల్లంరాజు, స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్ పాల్గొంటారని సమావేశానికి ఎస్సీ బీసీ మైనారిటీ నుండి అధిక సంఖ్యలో పాల్గొని ఆ బస్సు యాత్రను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిసిసిజనరల్ సెక్రటరీ మాచవరపు శివన్నారాయణ, అమలాపురం కన్వీనర్ వాకపల్లి రాంబాబు, మండల అధ్యక్షులు నెల్లి వెంకటరమణ, అప్పన శ్రీరామకృష్ణ, సమన్వయ కమిటీ మెంబర్లు గంటి ప్రవీణ్ కుమార్,తెగడా నరసింహమూర్తి, అడ్డగాల నారాయణమూర్తి,అన్నా బత్తుల సత్యనారాయణ, మొల్లేటి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ మద్యం అమ్మకాలపై పోలీసుల దాడులు

ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ : మండలంలోని గ్రామాల్లో అక్రమ మద్యం అమ్మకాలపైపోలీసులుదాడులు నిర్వహించారు. గురువారం ఆత్రేయపురం గ్రామం రంభ సెంటర్ నందు అక్రమంగా మద్యం సీసాలు కలిగి ఉన్న వ్యక్తిని అదుపులోనికి తీసుకుని అతని వద్ద నుండి 39 మద్యం సీసాలు రూ.5,590లు విలువ గల మద్యం స్వాధీన పరుచుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై బివై కిరణ్ కుమార్ తెలిపినారు.ఈసందర్భంగాఆయన మాట్లాడుతూ మండ లంలోని గ్రామాల్లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన మద్యం షాపుల్లో తప్ప ఎక్కడైనా మద్యం అమ్మకాలు జరిగితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

బి.మురళీకృష్ణ కు జెఎన్టీయుకె పిహెచ్‌డి

కాకినాడ, మేజర్ న్యూస్ : నిపుణుల బృందం సిఫార్సు మేరకు బి.మురళీకృష్ణ సిద్ధాంత వ్యాసం "డిజైన్ అండ్ ఇంప్లిమెంటేషన్ ఆఫ్ లీనియర్ అండ్ క్వాడ్రటిక్ టైమ్ ఫ్రీక్వెన్సీ ట్రాన్స్‌ఫార్మ్ ఆన్ ఎఫ్‌పిజిఏ" జెఎన్‌టియుకె అధికారులచే ఆమోద ముద్ర పొందినది. ఈయనకు పిహెచ్‌డి 'డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ' అవార్డు ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ (ఈసిఈ) విభాగంలో లభించినది. బి.మురళీకృష్ణ తన సిద్ధాంత వ్యాసాన్ని కాకినాడలోని జెఎన్‌టియుకె యూనివర్శిటీ ఐఐఐపి&టి డైరెక్టర్ ప్రొ.బి.టి.కృష్ణ మరియు విజయనగరంలోని జెఎన్‌టియుజివి ఆర్&డి డైరెక్టర్ ప్రొ.కె.బాబులు ఆధ్వర్య పర్యవేక్షణలో సమర్పించారు.

సి.హెచ్.శేఖర్‌కి జెఎన్టీయుకె పిహెచ్‌డి

కాకినాడ, మేజర్ న్యూస్ : నిపుణుల బృందం సిఫార్సు మేరకు సి.హెచ్.శేఖర్ సిద్ధాంత వ్యాసం "డీప్ లెర్నింగ్ బేస్డ్ బై-డైరెక్షనల్ క్రాస్-జిఏఎన్ అప్రోచ్ ఫర్ క్లాసిఫయింగ్ డిడిఓఎస్ ఓవర్ ఫ్లాష్ క్రౌడ్ ఈవెంట్స్ ఆన్ ద వెబ్ సర్వర్" జెఎన్‌టియుకె అధికారులచే ఆమోద ముద్ర పొందినది. ఈయనకు పిహెచ్‌డి 'డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ' అవార్డు కంప్యూటర్ సైన్స్ & ఇంజనీరింగ్ (సిఎస్ఈ) విభాగంలో లభించినది. సి.హెచ్.శేఖర్ తన సిద్ధాంత వ్యాసాన్ని కాకినాడలోని జెఎన్‌టియుకె యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కాకినాడ (యుసిఇకె) ప్రిన్సిపాల్ ప్రొ.ఎం.హెచ్.ఎం.కృష్ణప్రసాద్ మరియు తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్‌లోని గురునానక్ ఇనిస్టిట్యూషన్స్ క్యాంపస్ సిఎస్ఈ విభాగం ప్రొఫెసర్ డా.కె.వెంకట్రావు ఆధ్వర్య పర్యవేక్షణలో సమర్పించారు.

ఎం.గాయత్రికి జెఎన్టీయుకె పిహెచ్‌డి

కాకినాడ, మేజర్ న్యూస్ : నిపుణుల బృందం సిఫార్సు మేరకు ఎం.గాయత్రి సిద్ధాంత వ్యాసం "వెబ్ యూజర్ బిహేవియరల్ ప్యాటర్న్ మైనింగ్ ఫ్రం స్ట్రీమ్స్ ఆఫ్ యూజర్ ఇంటరాక్షన్స్" జెఎన్‌టియుకె అధికారులచే ఆమోద ముద్ర పొందినది. ఈమెకు పిహెచ్‌డి 'డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ' అవార్డు కంప్యూటర్ సైన్స్ & ఇంజనీరింగ్ (సిఎస్ఈ) విభాగంలో లభించినది. ఎం.గాయత్రి తన సిద్ధాంత వ్యాసాన్ని విజయనగరంలోని జెఎన్‌టియుజివి యూని వర్శిటీ డైరెక్టర్ అకడమిక్ ఆడిట్ ప్రొ.ఆర్.రాజేశ్వరరావు మరియు విజయనగరంలోని ఎంవిజిఆర్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ సిఎస్ఈ విభాగంప్రొఫెసర్‌డా.పి.సతీష్ ఆధ్వర్య పర్యవేక్షణలో సమర్పించారు.

సి.హెచ్.ఎస్.వి.వి.ఎస్.ఎన్.మూర్తికి జెఎన్టీయుకె పిహెచ్‌డి

కాకినాడ, మేజర్ న్యూస్ : నిపుణుల బృందం సిఫార్సు మేరకు సి.హెచ్.ఎస్. వి.వి. ఎస్.ఎన్.మూర్తిసిద్ధాంత వ్యాసం "ఎవాల్యుయేషన్ ఆఫ్ సిబిసిఎఫ్ మెథడ్ ఫర్ రికమండర్ సిస్టమ్స్ యూజింగ్ క్లస్టరింగ్ అండ్ హైబ్రిడ్ సిఎన్ఎన్ మోడల్స్" జెఎన్‌టియుకె అధికారులచే ఆమోద ముద్ర పొందినది. ఈయనకు పిహెచ్‌డి 'డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ' అవార్డు కంప్యూటర్ సైన్స్ & ఇంజనీరింగ్ (సిఎస్ఈ) విభాగంలో లభించినది. సి.హెచ్.ఎస్. వి.వి. ఎస్.ఎన్. మూర్తి తన సిద్ధాంత వ్యాసాన్ని గుంటూరులోని కెఎల్ డీమ్డ్ యూని వర్శిటీ ఉపకులపతి ప్రొ.జి.పి.సారధివర్మ మరియు కాకినాడలోని జెఎన్‌టియుకె యూనివర్శిటీ డిఎంసి స్పెషల్ ఆఫీసర్ ప్రొ.ఏ.ఎస్.ఎన్.చక్రవర్తి ఆధ్వర్య పర్యవేక్షణలో సమర్పించారు.

సామాజిక సాధికారిత బస్సు యాత్ర స్థలం పరిశీలన

– సిబ్బందికి పలు సూచనలు చేసిన డిఎస్‌పి లతాకుమారి

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : పెద్దాపురం నియోజకవర్గానికి సంబంధించి ఈ నెల 6వ తేదిన జరగనున్న వైసిపి సామాజిక సాధికారిత బస్సు యాత్రను పెద్దాపురం మున్సిపల్ సెంటర్‌లో నిర్వహించనున్న స్థలాన్ని గురువారం పెద్దాపురం డిఎస్‌పి కె.లతాకుమారి పరిశీలించారు. ఈ సందర్భంగా సిఐ రవికుమార్, ఎస్సై వెలుగుల సురేష్‌లు బస్సుయాత్ర ఏర్పాట్లుపై, దీనిలో భాగంగా ట్రాఫిక్ క్రమబద్ధీకరణపై సిబ్బందికి పలు సూచనలు చేశారు.

ప్రజలకు ఇబ్బంది లేకుండా దృష్టిపెట్టండి

– స్పెషల్ ఆఫీసర్లకు కమిషనర్ ఆదేశం – కార్మికుల సమ్మె నేపద్యంలో సమీక్ష

కాకినాడ, మేజర్ న్యూస్ : పారిశుద్ధ్య కార్మికుల సమ్మె నేపద్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా స్థానికంగా బాధ్యతలు నిర్వహించే ప్రత్యేకాధికారులు దృష్టిపెట్టాలని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ సీ.హెచ్. నాగనరసింహారావు ఆదేశించారు. స్థానిక కార్పొరేషన్ కార్యాలయంలో గురువారం ఎంహెచ్‌వో డాక్టర్ పృద్వీచరణ్, ప్రత్యేకాధికారులు, శానిటరీ ఇన్స్‌పెక్టర్లతో ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కార్మికుల సమ్మెను దృష్టిలో పెట్టుకుని ప్రజలు కూడా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా చెత్తను రోడ్లపైనా, డ్రైనేజీలలో వేయవద్దని సూచించారు. ప్రతీ సచివాలయ పరిధిలో రెండేసి హూపర్‌టిప్పర్ వాహనాలు పనిచేస్తున్నాయని, అవి ఇంటి వద్దకు వచ్చినప్పుడు మాత్రమే అందజేయాలని, బయట వేయవద్దని కోరారు.ముఖ్యంగా వ్యాపారులు, గృహయజమానులు తమ ఇళ్ళ ముందు చెత్త వేయకుండా శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్మికుల సమ్మె నేపద్యంలో పారిశుద్ధ్యం క్షీణించకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకుంటున్నామని, ఇందులో భాగంగా ప్రైవేటు వర్కర్స్‌ను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అప్పటి వరకు వలంటీర్లు, ఆర్పీల సహకారంతో ప్రత్యేకాధికారులు, నోడల్ అధికారులు తమ ప్రాంతాల్లో ప్రజలను కలిసి అవగాహన కల్పించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో నగరపాలక సంస్థ కార్యదర్శి ఎం.ఏసుబాబు, డిప్యూటీ కమిషనర్ కోన శ్రీనివాస్, ఏసీపీ నాగశాస్త్రులు, మేనేజర్ కర్రి సత్యనారాయణ, శానిటరీ సూపర్‌వైజర్లు జిలానీ, రాంబాబు, శానిటరీ ఇన్స్‌పెక్టర్లు, ప్రత్యేకాధికారులు పాల్గొన్నారు.

కాకినాడ జిల్లాకు ప్రతిష్టాత్మక వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రొడక్ట్ 2023 జాతీయ అవార్డు

కాకినాడ, మేజర్ న్యూస్ : భారత ప్రభుత్వం 2023 సంవత్సరానికి ప్రకటించిన ప్రతిష్టాత్మకమైన వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రొడక్ట్ జాతీయ అవార్డులలో వ్యవసాయేతర విభాగం క్రింద ఉప్పాడ జాంధాని చీరలు ఉత్పత్తులకు గాను కాకినాడ జిల్లాకు గోల్డ్ అవార్డు లభించింది. ఈ నెల 3వ తేదీన, న్యూఢిల్లీ లోని భారత మండపంలో కేంద్ర పరిశ్రమలు, వాణిజ్య మంత్రిత్వశాఖ, పరిశ్రమలు, అంతర్జాతీయ వాణిజ్య ప్రోత్సాహక విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మ నిర్భర్ భారత్ ఉత్సవ్-2024 వేడుకలలో కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి డా.సుబ్రమణ్యం జయశంకర్, పరిశ్రమలు మరియు వాణిజ్యశాఖ మంత్రి పియూష్ గోయల్ చేతుల మీదుగా కాకినాడ జిల్లాకు ఈ అవార్డును ప్రదానం చేసారు. కాకినాడ జిల్లా కలెక్టర్ తరపున జిల్లా చేనేత మరియు జౌళి శాఖ అధికారి కూరెళ్ళ పెద్దిరాజు ఈ అవార్డును అందుకున్నారు. వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రొడక్ట్ అవార్డులకు జాతీయ స్థాయిలో మొత్తం 560 ధరఖాస్తులు నమోదు కాగా, 64 ధరఖాస్తులు మాత్రమే నామినేట్ అయ్యాయి. వీటిలో వివిధ రాష్ట్రాలకు చెందిన 16 ప్రొడక్ట్‌లకు జాతీయ స్థాయి అవార్డులు అందుకున్నాయి. వ్యవసాయేతర విభాగంలో ఉప్పాడ జాంధాని చీరలు ఉత్పత్తులకు కాకినాడ జిల్లా 2023 సంవత్సరానికి వన్ డిస్ట్రిక్ట్ – వన్ ప్రొడక్ట్ అవార్డును గెలుచుకోగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికే చెందిన పొందూరు చీరల ఉత్పత్తులకు శ్రీకాకుళం జిల్లా, హాండ్లూమ్ సిల్క్ చీరల ఉత్పత్తులకు కర్నూలు జిల్లా సంయుక్తంగా బ్రాంజ్ అవార్డును అందుకున్నాయి. అలాగే మదనపల్లి సిల్క్ చీరలకు అన్నమయ్య జిల్లా, మంగళగిరి హాండ్లూమ్ ఉత్పత్తులకు గుంటూరు జిల్లాలు ప్రత్యేక ప్రసంశలను అందుకున్నాయి.కాకినాడ జిల్లాకు లభించిన ఈ ప్రతిష్టాత్మక అవార్డును జిల్లా చేనేత మరియు జౌళి శాఖ అధికారి పెద్దిరాజు గురువారం జిల్లా కలెక్టర్ డా.కృతికా శుక్లాను కలిసి ఆమెకు అందజేశారు. జిల్లాకు జాతీయ అవార్డు లభించడం పట్ల కలెక్టర్ ఆనందం వ్యక్తం చేస్తూ, ఈ గుర్తింపు ద్వారా ఉప్పాడ జాంధాని చీరలకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో బహుళ ప్రాచుర్యం, మార్కెటింగ్ లభించనుందని తెలిపారు. ఇందుకు అనుగుణంగా జాంధాని చీరల ఉత్పాదనను పెంచేందుకు, తద్వారా చేనేత కార్మికుల ఆర్థిక వికాసాన్ని పెంపొందించేందుకు అవసరమైన సదుపాయాల విస్తరణకు సమగ్ర ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్ జిల్లా చేనేత జౌళిశాఖ అధికారులను కోరారు.

రిఫరల్ కేసులపై వైద్యాధికారులు ప్రత్యేక పర్యవేక్షణ చేయాలి

కాకినాడ, మేజర్ న్యూస్ : జిల్లాలో జరుగుతున్న రెండవ దశ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం సక్రమంగా నిర్వహించడంతోపాటు వైద్య శిబిరాల్లో ఆరోగ్యశ్రీ నెట్వర్క్ ఆసుపత్రులకు రిఫరల్ చేసిన కేసులపై వైద్యాధికారులు ప్రత్యేక పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ డా.కృతికాశుక్లా అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్.జవహార్ రెడ్డి గురువారం అమరావతి నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు కాకినాడ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టరు కృతికా శుక్లా.. జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులతో కలిసి హాజరయ్యారు. వైద్య ఆరోగ్యశాఖకు సంబంధించి జిల్లాలో నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు, ఆరోగ్యశ్రీ నెట్వర్క్ ఆసుపత్రులకు రిఫరల్ చేసిన ప్రత్యేక కేసుల పర్యవేక్షణ, కొత్త ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ, మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖకు సంబంధించి గర్భిణీలు, బాలింతలకు సకాలంలో పౌష్టికాహారం పంపిణీ, మూడో దశ రీసర్వే పనుల పురోగతి, జాతీయ ఉపాధి హామీ పథకం పని దినాలు, జల్ జీవన్ మిషన్ పనులు, ఇతర ప్రభుత్వ ప్రాధాన్య అంశాలపై సీఎస్ జవహార్ రెడ్డి జిల్లా కలెక్టర్లతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రెండవ దశ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ సంబంధించి గర్భిణీ, బాలింతలు, చిన్నారులకు క్రమం తప్పకుండా సకాలంలో పౌష్టికాహారం అందించాలన్నారు. జగనన్న భూ హక్కు, భూ రక్ష పథకంలో భాగంగా జిల్లాలో చేపట్టిన మూడో దశ రీ సర్వే పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా రీ సర్వే పనుల్లో పురోగతి కనపరచాలని కలెక్టర్ ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు.వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. జే.నరసింహ నాయక్, డీఐవో కె.రత్నకుమార్, ఐసీడీఎస్ పీడీ కె.ప్రవీణ, ఆరోగ్యశ్రీ జిల్లా సమన్వయకర్త డా. పి.రాధాకృష్ణ, సీపీవో పీ.త్రీనాథ్, డ్వామా పీడీ ఎ.వెంకటలక్ష్మి, పశుసంవర్ధక శాఖ జేడీ ఎస్.సూర్యప్రకాశరావు, ఆర్డబ్ల్యూఎస్ సూపరింటెండెంట్ ఇంజనీర్ ఎం.శ్రీనివాసు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

39వ డివిజన్‌లో జనసేన 'ప్రజాచైతన్య యాత్ర'

**కాకినాడ,

అల్లూరి సీతారామరాజు పార్కు అభివృద్ధి పనులు

– పరిశీలించిన ప్రభుత్వ విప్ జగ్గిరెడ్డి

ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయాలనే ధృడ నిశ్చయంతో పనిచేస్తున్నామని ప్రభుత్వ విప్ జగ్గిరెడ్డి అన్నారు. ఇందులో భాగంగా ఆత్రేయపురంలో గల అల్లూరి సీతారామరాజు పార్కులో చెరువుని అందంగా తీర్చిదిద్దాలని చేపట్టిన పనులలో భాగంగా, చెరువు గట్టుకు స్టోన్ లే అవుట్ శరవేగంగా జరుగుతున్న చెరువు అభివృద్ధి పనులను గురువారం పరిశీలించి, మరింత త్వరగా పనులు పూర్తి చేయవలసిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆయన వెంట వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.

బ్యారేజ్ రహదారి పనులు వేగవంతం చెయ్యండి -కలెక్టర్ మాధవీలత

ధవళేశ్వరం, మేజర్ న్యూస్ : బ్యారేజ్ మరమ్మత్తు పనులను త్వరిత గతిన పూర్తి చెయ్యాలని జిల్లా కలెక్టర్ డా కె. మాధవీలత స్పష్టం చేశారు. గురువారం ఉదయం ధవళేశ్వరం బ్యారేజ్ పై రూ.2 కోట్లల ప్రతిపాదనలతో జరుగుతున్న పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత, జిల్లాలో అత్యంత ప్రాధాన్యత కలిగిన రహదారి మార్గాలలో ధవళేశ్వరం బ్యారేజ్ ఒకటన్నారు. ఇటీవల మరమ్మత్తుల కోసం ప్రభుత్వం కేటాయించిన రూ.2 కోట్ల నిధులతో పనులు చేపట్టడం జరిగిందని, ఈ పనులు నాణ్యత కలిగి త్వరిత గతిన పూర్తి చేసేలా ఇరిగేషన్ అధికారులు పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. సంబంధిత కాంట్రాక్టర్ బ్యారేజ్ రహదారి పనులను ఇరువైపులా సమాంతరంగా చేపట్టి నిర్ణీత సమయం లోగా పూర్తి చెయ్యాలని, పనులకు సంబంధించి ఎప్పటికప్పుడు నివేదిక ఇవ్వాలని ఇరిగేషన్ అధికారులకు సూచనలు చేశారు. జనవరి నెలాఖరు నాటికి పూర్తి స్థాయిలో ట్రాఫిక్‌కి ఈ మార్గం అందుబాటులోకి తీసుకుని రావాలని పేర్కొన్నారు. కలెక్టర్ పరిశీలన సమయంలో ఇరిగేషన్ ఈ ఈ ఆర్. కాశీ విశ్వేశ్వర రావు, డి ఈ రమేష్, ఏ ఈ సునీల్, కాంట్రాక్టర్ ఉన్నారు.

పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలి

– యుటిఎఫ్ కాకినాడ జిల్లా శాఖ డిమాండ్

కాకినాడ, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర సంఘం పిలుపు మేరకు కాకినాడ జిల్లా శాఖ ఆధ్వర్యంలో పెండింగ్ బకాయిలు చెల్లించాలని, జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగున్నర సంవత్సరాలు దాటినా ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాలకు రావలసిన పి.ఆర్.సి, ఎపిజిఎల్ఐ, ప్రావిడెంట్ ఫండ్ మరియు ఇతర లోన్లు దాదాపు 18 వేల కోట్ల రూపాయలు బకాయి ఉందని వాటిని వెంటనే చెల్లించి ఉద్యోగ ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.జనవరి 4వ తేదీన ధర్నా చౌక్ వేదికగా యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు కేవీవి నగేష్ అధ్యక్షతన ధర్నా శిబిరాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు నగేష్ మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని వర్గాలకు న్యాయం చేస్తుందని గొప్పలకు పోతుందని ఉద్యోగ ఉపాధ్యాయులకు చేసిందేమీ లేదని, వాస్తవంగా రావలసినటువంటి బకాయి సొమ్ములను కూడా ప్రభుత్వం తమ స్వార్థానికి, సంక్షేమ పథకాలకు వాడుకుంటుందని, వెంటనే పెండింగ్ బకాయిలు చెల్లించకపోతే పోరు బాటను మరింత ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ధర్నా శిబిరాన్ని ఉద్దేశించి ఉభయగోదావరి జిల్లాల గ్రాడ్యుకేట్ ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ తీరును ఎండగట్టారు. ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయ వర్గాలకు చేసిందేమీ, లేదని గొప్పలకు పోయి సంక్షేమ పథకాలు పేరుతో అప్పులు చేస్తుందని ఎద్దేవా చేశారు. యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి టి.రవి చక్రవర్తి మాట్లాడుతూ అసెంబ్లీ సాక్షిగా అత్యంత దుర్మార్గంగా సిపిఎస్ అనే విధానాన్ని రద్దుచేసి దాని స్థానంలో గ్యారెంటీ పెన్షన్ స్కీమును బలవంతంగా తీసుకొచ్చిన ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయ వర్గాలకు తీరని నష్టం కలిగించిందని, ఈ పెన్షన్ విధానం వల్ల గతంలో సాధించుకున్న అనేక రాయితీలు కోల్పోతున్నారని, ముఖ్యమంత్రి తన మాట ఇచ్చిన ప్రకారం సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని లేదంటే సిపిఎస్ ఉద్యోగులు దృష్టిలో ఇతను ఒక దోషిగా నిలపడాల్సి వస్తుందని ఎద్దేవా చేశారు.

సిఐటియు నాయకులు దువ్వ శేష బాబ్జి మాట్లాడుతూ ఓపక్క అంగన్వాడీలు మరోపక్క సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులు ఇప్పుడు ఉద్యోగ ఉపాధ్యాయులు అందరూ ధర్నాలలో ఉంటే, ప్రభుత్వం ఆదర్శవంతమైన పాలన అందిస్తుందని ముఖ్యమంత్రి గొప్పలు చెప్పుకోవడం ఎంత మాత్రం తగదని, తక్షణమే తన హామీలు నిలబెట్టుకొని ఉద్యోగ ఉపాధ్యాయ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ మరియు అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. నూతన విద్యాసంస్కరణ పేరుతో ప్రాథమిక పాఠశాలలను దగ్గరలో ఉన్న ఉన్నత పాఠశాలల్లో విలీనం చేసి ప్రాథమిక విద్యను పూర్తిగా పేదలకు దూరం చేసిన పాపం ఈ ముఖ్యమంత్రికి ఊరికే పోదని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం దిగి వచ్చి ఉద్యోగ ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన బకాయిలను సకాలంలో చెల్లించి ఇచ్చిన హామీను నిలబెట్టుకోవాలని, సిపిఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడే విధంగా సంస్కరణలు చేపట్టాలని తెలియజేశారు. జిల్లా నలుమూలల నుండి అనేక మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు, యుటిఎఫ్ పూర్వపు రాష్ట్ర కార్యదర్శి జి.ప్రభాకర్ వర్మ, పూర్వపు ఆడిట్ కమిటీ కన్వీనర్ కె.సత్తిరాజు,జిల్లా గౌరవ అధ్యక్షులు ఎం.వి.సాయిరాం, అసోసియేట్ అధ్యక్షులు వి.వి.రమణ, అసోసియేట్ అధ్యక్షరాలు నాగమణి, ఆడిట్ కమిటీ కన్వీనర్ ఐ.ప్రసాద్‌రావు, జిల్లా కార్యదర్శిలు సురేష్ కుమార్, వీరబాబు, సూరిబాబు, సత్తిబాబు, పి.వి.వి. సత్యనారాయణ, జయ ప్రకాష్, పెద్దిరాజు, నూకరాజు, నాగరాజు, సీతారామయ్య, గోవిందరాజులు, కనకదుర్గ, రెహ్మాన్ బీ, గిరిధర్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు కృషి

ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో కనీస మౌలిక సౌకర్యాలను కల్పించాలని ఎంపీడీవో నాతి బుజ్జి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయుల తో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఎన్నికల పోలింగ్ కేంద్రాలుగాఉన్నఅన్ని పాఠశాలల్లో రన్నింగ్ వాటర్‌తో టాయిలెట్లు, ఎలక్ట్రిఫికేషన్, ట్యూబ్‌లైట్లు, ఫ్యాన్స్ ర్యాంపు త్రాగునీరు వంటి సదుపాయాలనుకల్పించాలన్నారు.పాఠశాలలకు అవసరమైన మర మ్మత్తులు వెంటనే చేయించాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారులు వర ప్రసాద్, పాచ్చా సాహెబ్, ప్రధానోపా ద్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యాత్మక మరియు అతి సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లు పరిశీలించాలి

– ఎలక్ట్రోల్ రిజిస్ట్రేషన్ అధికారి సీతారామారావు

పెద్దాపురం,మేజర్ న్యూస్ : ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా పెద్దాపురం నియోజకవర్గం (39) అసెంబ్లీ నియోజకవర్గంకు సంబంధించి సమస్యాత్మక, అతి సమస్యాత్మక పోలింగ్ స్టేషన్‌లను గుర్తించాలని, సెక్టర్ ఆఫీసర్‌లకు ఈఆర్వో సీతారామారావు సూచించారు. గురువారం పెద్దాపురం ఆర్డీఓ కార్యాలయంలో పెద్దాపురం అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి సమస్యాత్మక, అతి సమస్యాత్మక పోలింగ్ స్టేషన్ల పరిశీలనలో భాగంగా ఈఆర్వో సీతారామారావు, డిఎస్‌పి కె.లతాకుమారిల అధ్యక్షతన సెక్టర్ ఆఫీసర్‌లకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఏఈఆర్వోలు, సెక్టర్ అధికారులు మరియు పోలీస్ అధికారులు తమ యొక్క విధులను పూర్తిస్థాయిలో నిర్వహించాలని వారు సూచించారు. ఈఆర్వో సీతారామారావు తెలుపుతూ పోలింగ్ స్టేషన్‌లకు సంబంధించి మౌళిక వసతులు ఉన్నవా లేవా, అలాగే పోలింగ్ కేంద్రాల వద్ద తీసుకోవాల్సిన జాగ్రత్తలు, దానికి సంబంధించి రిపోర్టులు తయారుచేయాలని, వలనర్‌బిలిటి మ్యాపింగ్ వాటిపై ఈఆర్వో సూచించారు. ఈ కార్యక్రమంలో ఈఆర్వోలు వజ్రపు జితేంద్ర, జె.సురేంద్ర, సిఐ వై.రవికుమార్, ఎస్సై వెలుగుల సురేష్, పలువురు సెక్టరు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

అధికారంలోకి వచ్చిన ఆరు నెలలలోపు దివ్యాంగుల సమస్యల పరిష్కారం

కాకినాడ, మేజర్ న్యూస్ : జనసేన పార్టీ తెలుగుదేశం ఉమ్మడి ప్రభుత్వం వచ్చాకా ఆరునెలల లోపు దివ్యాంగుల సమస్యలను పరిష్కరించి సదుపాయాలను కల్పించేలా చర్యలు తీసుకుంటుందని జనసేన శ్రేణులు భరోసానిచ్చారు. గురువారం కాకినాడ సిటిలో జనసేన పార్టీ కాకినాడ సిటి ఇంచార్జ్ ముత్తా శశిధర్ నాయకత్వంలో దివ్యాంగుల అభయ యాత్రా కార్యక్రమం సహాయ కార్యదర్శి కంట రవిశంకర్ ఆధ్వర్యంలో రేచర్ల పేట ప్రాంతంలో జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా నగరంలోని జనసైనికులు దివ్యాంగులు సామంతుల చంద్రకళ మరియు పెమ్మాడి సత్తిబాబుల ఇళ్ళకు వెళ్ళి వారిని కలిసి వారి కుటుంబానికి వారు భారం కాదనీ వారే కుటుంబానికి ఆధారం అయ్యేలా చేస్తామని ఇది తమ నాయకుడు పవన్ కళ్యాణ్ అభయంగా వారికి భరోసానిచ్చారు. నగరంలో సుమారు 3 వేల మంది దివ్యాంగులుగా అధికారికంగా గుర్తింపుని కలిగి ఉన్నారనీ, ఇంకా సుమారు 1500 మందికి గుర్తింపు పరిగణనలోకి తీసుకోవాలనీ, రాబోయే తమ జనసేన పార్టీ తెలుగుదేశం ఉమ్మడి ప్రభుత్వం వచ్చాకా ఆరునెలలలోపు దివ్యాంగుల సమస్యలను పరిష్కరించి సదుపాయాలను కల్పించేలా చర్యలు తీసుకుంటుందని అన్నారు. అలాగే నగరంలోని దేవాలయాలకు మరియు మునిసిపాలిటీలకు చెందిన వ్యాపార సముదాయాలలో 25 శాతం వీరికి కేటాయించేలా పోరాడతామని తెలియచేసారు. కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర సమ్యుక్త కార్యదర్శి వాశిరెడ్డి శివ, జిల్లా కార్యదర్శి అట్ల సత్యనారాయణ, జనసేన నాయకులు కంట రవిశంకర్, పచ్చిపాల మధు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

దేవాలయాల అభివృద్ధికి జగన్ ప్రభుత్వం కృషి

– అనపర్తి ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి

పెదపూడి, మేజర్ న్యూస్ : హిందూ దేవాలయాల అభివృద్ధికి జగన్ ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని అనపర్తి ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి అన్నారు. పెదపూడి మండలం కరకుదురు గ్రామంలో శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో సీజీఎఫ్ నిధులు రూ.50లక్షలతో నిర్మించే కల్యాణ వేదిక, ముఖ మంటపం నిర్మాణానికి ఎమ్మెల్యే సూర్యనారాయణరెడ్డి, ఆదిలక్ష్మి దంపతులు గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దంపతులకు ఆలయ పండితులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ప్రత్యేక పూజల్లో కూర్చున్న ఎమ్మెల్యే దంపతులకు పండితులు ఆశీర్వచనలు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత రెండు వందల ఏళ్ల క్రితం నిర్మించిన ఆలయంలో కల్యాణ వేదిక, ముఖ ముంటపం అవసరమని స్థానికులు తెలిపిన నేపథ్యంలో ఈ నిధులు మంజూరు చేయించామన్నారు. ఈ పనులు సకాలంలో నిబంధనల ప్రకారం పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కేతా తులసి, జెడ్పీటీసీ సభ్యురాలు పేపకాయల వెంకటలక్ష్మి వెంకటరమణ, గ్రామ సర్పంచ్ వుండ్రు చంద్రకళ, వైస్ ఎంపీపీలు కరెడ్ల వెంకన్నబాబు, ద్వారంపూడి పద్మా వెంకటరెడ్డి (చింతపండు), ఆలయ ఈఓ మోర్త మురళీ వీర భద్రరావు, హితకారిణి సమాజం డైరెక్టర్, వుండ్రు సత్యనారాయణ, పార్టీ జిల్లా కార్యదర్శి వాసంశెట్టి మాదవ, పెదపూడి సొసైటీ చైర్మన్ మార్ని కామరాజు చౌదరి, సర్పంచులు నూని పట్టాభిరామన్న చౌదరి, వల్లు వెంకటరమణ, పార్టీ తోటకూర నాయుడు, ఆలయ చైర్మన్ యెండ్రు సుబ్బారావు, వల్లూరి పట్టాభి, మేక రామకృష్ణ. సానా రామకృష్ణ. తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : గురువారం సాయంత్రం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెలగపూడి నుంచి ఆరోగ్యం, వైద్య & కుటుంబ సంక్షేమం – జగనన్న ఆరోగ్య సురక్షలు స్త్రీ, శిశు సంక్షేమం – అంగన్‌వాడీల పనితీరు రెవెన్యూ అంశంగా 3వ దశ రీ–సర్వే, ఇనామ్ & అసైన్డ్ భూములు ఫ్రీహోల్డ్, మిచాంగ్ తుఫాను ఉపశమనం, కరువుపై సమీక్షబీ పంచాయతీ రాజ్, ఉపాధిహామీ వేతన ఉత్పత్తి, జల్ జీవన్ మిషన్ అంశాలపై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. స్థానిక కలెక్టరేట్ నుంచి కలెక్టర్ మాధవీలత, జేసీ తేజ్ భరత్ ఇతర అధికారులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ డా కే. మాధవీలత జిల్లా ప్రగతి పై వివరాలు తెలియ చేస్తూ, జిల్లాలో గడప గడపకు మన ప్రభుత్వం కింద రూ.84.57 కోట్ల మేరకు ప్రతిపాదనలు మంజూరు చేసినట్లు తెలిపారు. జలజీవన్ మిషన్ కింద ఇంటింటికీ కుళాయి కనెక్షన్లు కింద నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించి 50,144 ఇళ్లకు కనెక్షన్లు ఇవ్వడం జరిగిందన్నారు. ఇటీవల మిచాంగ్ తుఫాను కారణంగా దెబ్బతిన్న 18540 రైతు లకు చెందిన 11854 హెక్టార్ల కు ఇన్పుట్ సబ్సిడీ కింద రూ.1782. 65 లక్షలకు ప్రతిపాదన పంపడం జరిగిందన్నారు. ఉపాధి హామీ పథకం కింద 18 మండలాలు జనవరి నెల వరకు నిర్దేశించిన 48 లక్షల పని దినాలకు గాను ఇప్పటి వరకు 43.10 లక్షల పనిదినాలు కల్పించడం జరిగిందన్నారు. ఉపాధి హామీ పథకం కింద మొత్తం రు.10.80 కోట్ల మేర లక్షలకు గాను రు.10.41 కోట్ల మేరకు పనులను అప్లోడ్ చేయడం జరిగిందన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి 6816 మందికి వైద్య చికిత్స కోసం సిఫార్సు చెయ్యగా 4745 మంది శస్త్ర చికిత్సలు చేయించుకోవడం జరిగిందనీ, 2791 మందికి కాంట్రాక్టు ఆపరేషన్ చేయించాల్సి ఉండగా 1233 మందికి చెయ్యడం జరిగిందని, 7117 మందికి కంటి అద్దాలు పంపిణీ చేయాల్సి ఉండగా 5752 మందికి అందచేశమన్నరు. రెండవ దశ జే ఏ ఎస్ శిబిరాలు వివరాలు ప్రజలకు తెలియ చేస్తూ అవగాహన కల్పిస్తున్నట్లు మాధవీలత పేర్కొన్నారు. 3 వ దశ స్టోన్ ప్లాంటేషన్ 100 గ్రామాల్లో పనులు జరుగుతున్నట్లు తెలిపారు. భూ హక్కు పత్రాలు పంపిణీలో భాగంగా 445 మందికి 837.90 ఎకరాలు పంపిణీ చేసి నూరుశాతం లక్ష్యాలను సాధించామన్నారు.

క్రైస్తవుల హక్కుల పరిరక్షణకు ఏఐసీసీ నిరంతర కృషి

సామర్లకోట, మేజర్ న్యూస్ : క్రైస్తవుల హక్కులను పరిరక్షించి వారికి రక్షణ కల్పించేందుకు ఏఐసీసీ నిరంతరం కృషి చేస్తుందని ఏఐసీసీ జిల్లా అధ్యక్షులు రిక్కీగూటం అన్నారు. ఆల్ ఇండియ క్రిస్టియన్ కౌన్సిల్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు రేవ డా. రైమో జహూహలోనేన్ ఉపాధ్యాక్షులు డా. జోసప్ భెన్నిల సారథ్యంలో తూర్పుగోదావరి జిల్లా ప్రెసిడెంట్ రిక్కిగూటం ఎన్నికవగా ఆయన ఆధ్వర్యంలో పెద్దాపురం రిజియన్ ఏఐసీసీ కార్యవర్గం పరిచయం, వారికి సర్టిఫికేట్‌ల అందజేత కార్యక్రమాన్ని గురువారం సామర్లకోట మండలం బ్రహ్మానందపురం గ్రామంలోని కేటిసీ స్కూలులో నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రిక్కీగూటం మాట్లాడుతూ క్రైస్తవుల హక్కుల పరిరక్షణకు ఏఐసీసీ ముందుండి పోరాడుతుందని అన్నారు. ఈ సందర్భంగా రీజియన్ అధ్యక్షులుగా ప్రసిడెంట్ రేవ డా. వి జాన్ ఉపాధ్యక్షులుగా రేవ, ఆర్ లాజరస్, కార్యదర్శిగా రేవ. స్టీపెన్ చందు, సహాయ కార్యదర్శిగా రేవ. ఎ చంటి, కోశాధికారిగా ఎన్ సామ్యేల్ సుదీప్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గా రేవ. వల్లూరి విజయ్ కుమార్, రేవ. టి మోజస్‌అబిషేక్, రేవ. గోల్డ్ స్టోన్, రేవ ఎమ్ రాజేష్ కుమార్ లు భాధ్యతలు చేపడుతున్నట్టు వివరించారు. ఈ సందర్భంగా వారికి ప్రత్యేక సర్టిఫికేట్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో కేటిసి సంస్థ నిర్వాహకులు డాక్టర్ ప్రవీణ్ చక్రవర్తి కిరణ్ కుమార్ మరియు జిల్లాలోని ఏఐసీసీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మున్సిపల్ సమ్మెను రెచ్చగొడుతున్న వైసిపి సర్కార్

– కార్మిక సంఘాల జేఏసీ రాష్ట్ర కన్వీనర్ కోరుమామిళ్ల సుబ్బారాయుడు విమర్శ

– రాజమండ్రిలో మున్సిపల్ కార్మికులు మానవహారం

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : రాష్ట్రవ్యాప్తంగా న్యాయమైన సమస్యల కోసం మున్సిపల్ కార్మికులు సమ్మె నిర్వహిస్తుంటే ఆ సమ్మెను పరిష్కరించాల్సింది పోయి వైసీపీ సర్కార్ మరింత రెచ్చగొడుతుందని మున్సిపల్ కార్మిక సంఘాల జేఏసీ ఏఐటీయూసీ రాష్ట్ర కన్వీనర్ కోరుమామిళ్ల సుబ్బారాయుడు విమర్శించారు గురువారం ఉదయం స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద వందలాదిమంది మున్సిపల్ కార్మికులు మానవహారం నిర్వహించారు అంతకుముందు రెల్లి పేట నుండి ప్రారంభమైన ప్రదర్శన జాంపేట గణేష్ చౌక్ దేవి చౌక్ మీదుగా మున్సిపల్ కార్పొరేషన్ వరకు చేరుకుంది ఈ సందర్భంగా సమ్మె పర్యవేక్షణకు వచ్చిన జేఏసీ రాష్ట్ర కన్వీనర్ సుబ్బారాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో 45 వేల మంది మున్సిపల్ కార్మికులు శాంతియుతంగా సమ్మె చేస్తున్నారని మున్సిపల్ కార్మికులా సమ్మెను ఓర్వలేని ప్రభుత్వం రాజమండ్రి పరిధిలో ఇద్దరు మున్సిపల్ కార్మికులకు అధికారులచే షోకేస్ నోటీసులు ఇచ్చి భయపెట్టాలని చూస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి జగన్ ఇచ్చిన వాగ్దానం పర్మినెంట్ అంశం అమలు చేయమంటే సాధ్యం కాదని బేసిక్ 20000 కరువు భత్యం పెండింగ్ సరెండింగ్ లీవులు విడుదలపై కుదరదని కరాకండిగా ప్రభుత్వం చెప్పడం దారుణం అన్నారు కార్మికుల కొన్న ఏకైక ఆయుధం సమ్మేని అందుకే సమ్మె చేస్తున్నామని వెంటనే ప్రభుత్వం మేడమేషాలు లెక్కించకుండా సమ్మెను పరిష్కరించాలన్నారు. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు తాటిపాక మధు ఏఐటీయూసీ జిల్లా కన్వీనర్ కుంద్రపు రాంబాబు మాట్లాడుతూ 32 సంవత్సరాలు పనిచేసిన మున్సిపల్ కార్మికునికి గ్రాట్యూటీ ఇమ్మని జేఏసీ అడుగుతుంటే జగన్ తన సొంత ఆస్తి అడుగుతున్నట్లు కుదరదానడం దారుణం అన్నారు సంపద సృష్టిలో కీలక పాత్ర పోషించే కార్మికుడికి 26000 వేతనాలు ఇవ్వక ధరలు పెరగడంతో కార్మికులు అర్దాకలతో అలమటిస్తున్నారని ఆయన అన్నారు కరోనా విపత్తులో పనిచేసి మరణించిన కార్మికులకు ప్రభుత్వం ప్రకటించిన 50 లక్షల స్వతరమే విడుదల చేయాలన్నారు దాదాపు 30 మంది మరణించిన కార్మిక కుటుంబ సభ్యులకు వారికి పనులు కల్పించమని 18 నెలలుగా అడుగుతుంటే ఆప్కాస్ లో ఇంతవరకు చేర్చకపోవడం అన్యాయం అన్నారు ఆ కార్మికులకి 18 నెలలుగా వేతనాలు రాలేదన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ నాయకులు రెడ్డి రమణ, ముత్యాలు మురళీకృష్ణ, బంగారు నాగేశ్వరరావు, ధనుల దుర్గమ్మ, ముత్యాల నందకిషోర్, బంగారు గిరి, కాకి శారద, ఎం శివ, గోడం గిరి, భాగ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు

ఇదేం చోద్యం...



వి.ఆర్.పురం, మేజర్ న్యూస్ : ఇదేం చోద్యం, పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల జీవితాలతో చెలగాటం, చింతూరు మునుగుతుందట రేఖపల్లి మునగదట, ఇది వినటానికి వింతగా ఉన్నా! ఇదినిజం ఎందుకంటే అక్కడ సర్వేలు చేస్తున్నారు.శబరి,గోదావరి సంఘంలో 2022 గోదావరి వరదల్లో మునిగిన రేఖపల్లి సర్వే చేయకపోవడం విడ్డురంగా ఉందని పలువురు విమర్శలు చేస్తున్నారు. ఏ ప్రాతిపదికన!సర్వేలునిర్వహిస్తున్నారో!అర్ధంకాక నిర్వశితులు,తలలు పట్టుకొంటున్నారు. గత 15 ఏళ్లుగా సర్వేలు ఇంకా పూర్తిగా నష్టపరిహారం చెల్లించని కుటుంబాలు ఎన్నో...!రేఖపల్లి గిరిజనుల భూములు సర్వే నిర్వహించారు.భూములు మునిగితే! ఇక్కడ ఉండటం ఏలా సాధ్యం?ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందా!ప్రభుత్వం చెప్పే మాటలు వేరు.చేసే పనులు వేరు.పోలవరం ప్రాజెక్టు,వలన ప్రతీ ఏడాది జూన్,జులై,ఆగష్టు మాసాల్లో బిక్కుబిక్కుమంటూ ప్రాణసంకటంగా బ్రతకాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. అంతా చూస్తూకూడా!నిమ్మకునీరేతనట్లు వ్యవహరిస్తే!పతనానికి పరాకాష్ఠగా మిగులుతుందనడంలో అతిశయోక్తి కాదేమో? 40కిలోమీటర్ల దూరంలో ఉన్న చింతూరు,మునిగాక రేఖపల్లి,ఏలా ఉంటుంది అధికారులే చెప్పాలి?పోలవరం నిర్వాసితుల ఇబ్బందుల గురించి ఈప్రభుత్వానికి ఎంత విజ్ఞప్తి చేసుకున్నా కనీసం స్పందించలేదు.ప్రభుత్వ అలసత్వం,అధికారులనిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. కొంతమంది అధికారులు నిర్వాసితులను బ్రమల్లో పెట్టేందుకు తీవ్రమైన ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు.ఏదోగో వస్తాయి,అదుగో వస్తాయి,అంటూ 5 సంత్సరాలు గడిచిపోయాయి. కొండంత నిర్లక్ష్యానికి ప్రత్యక్ష సాక్ష్యం,ఈఏడేళ్ల నుండి చేసే సర్వేలే! ఉదాహరణ,వడ్డిగూడెంవరరామచంద్రాపురం,ధర్మాతాళ్ల గుడెం ,రాజుపేట,పోలవరం నిర్వాసితులుఉహాల్లోలెక్కలుతప్ప,పరి హారం వచ్చేమార్గంకనిపించడంలేదు,ఇకఎలక్షన్‌టైంరానే వస్తుందిగా!

పోలింగ్ బూత్‌లు, రూట్లు పరిశీలించుకోవాలి

రంపచోడవరం, మేజర్ న్యూస్ : త్వరలో సార్వత్రిక ఎన్నికలు జరగనున్న సందర్భంగా సెక్టార్ అధికారులందరూ ముందుగా వారి పరిధిలోని పోలింగ్ బూతులకు సంబంధించిన రూట్లు పరిశీలించుకోవాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరే పేర్కొన్నారు. రంపచోడవరం ఐటీడీఏ కార్యాలయం సమావేశం హాలులో 53 రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గం ఎన్నికలకు సంబంధించి బూతులలో మౌలిక సదుపాయాలు, రూట్లు పరిశీలన కొరకు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సూరజ్ గనోరే, సబ్ కలెక్టర్ యస్.ప్రశాంత్ కుమార్ సెక్టార్ అధికారులతో గురువారం సమావేశం నిర్వహించారు. . సెక్టార్ అధికారులకు ఎన్నికల నిబంధనలు ప్రకారం జోనల్ మెజిస్ట్రేట్ పవర్ ఏర్పాటు చేయడం జరిగిందని, అదేవిధంగా 144 సెక్షన్ విధించే అధికారం ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు. సెక్టార్ అధికారులందరూ ముందుగా రూట్ మ్యాప్ లతో ఆయా రూట్లలో పర్యటించి పూర్తి వివరాలు తెలుసుకోవాలన్నారు. ఎన్నికల సమయంలో ఎక్కడైనా ఈవీఎంలు , వివి ప్యాడ్లు పనిచేయని పక్షంలో వెంటనే కొత్త ఈవీఎంలను ఏర్పాటు చేసుకోవాలని సెక్టార్ అధికారులకు ఆయన తెలిపారు. ప్రతీ సెక్టార్ అధికారికి వాహనం ఏర్పాటు చేయడం జరుగుతుందని, అదేవిధంగా ఎలక్షన్ డ్యూటీ స్టిక్కర్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.